
# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 316 | పేజీలు 17 | వెల 4/- | శనివారం 8 నవంబర్ 2025



# పెట్టుబడుల ప్రవాహం.. అభివృద్ధి వేగం!

## - రాష్ట్రంలో క్లస్టర్ వారీ విధానంలో పారిశ్రామికాభివృద్ధి



- విశాఖ-తిరుపతి-అమరావతి మెగా సిటీలు.. మాస్టర్ ప్లాన్లతో అభివృద్ధి వేగం
- రూ.1.01 లక్ష కోట్లు పెట్టుబడులు.. 85,870 ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం
- 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సీఎం చంద్రబాబు
- ఎలక్ట్రానిక్స్, చిప్, డ్రోన్ రంగాలకు ప్రోత్సాహం.. టెక్ హబ్‌గా ఏపీ లక్ష్యం
- కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో పెట్టుబడుల వేగవంతం.. పారదర్శక అనుమతులు లక్ష్యం
- విశాఖలో నవంబర్ 14-15న పెట్టుబడుల సదస్సు.. భారీ పెట్టుబడుల ఆశలు
- ల్యాండ్ బ్యాంక్ సిద్ధత, ప్రైవేట్ భూముల భాగస్వామ్యం పరిశ్రమల స్థాపనకు ఊతం
- రిలయన్స్, ఇండిచిప్, బిర్లా, నవయుగ పెట్టుబడులు.. ఏపీ వైపు దిగ్గజాల దృష్టి
- 16 నెలల్లో రూ.8.08 లక్షల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్.. 7 లక్షలకుపైగా ఉద్యోగాలు

*"క్లస్టర్ మోడల్ ఆధారంగా పారిశ్రామికాభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ వేగంగా అడుగులు వేస్తోంది. సమతుల అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు మూడు మెగా సిటీలుగా విశాఖ, తిరుపతి, అమరావతితో పాటు 15 ఇండస్ట్రియల్ జోన్లను రూపుదిద్దుతున్నారు. పెట్టుబడుల సదస్సుకు ముందే అనేక పరిశ్రమలకు శంకుస్థాపనలు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన 12వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు, 85,870 ఉద్యోగాలకు ఆమోదం లభించింది. గత 16 నెలల్లో రూ.8.08 లక్షల కోట్ల పెట్టుబడులు, 7 లక్షలకుపైగా ఉద్యోగావకాశాలకు గ్రీన్ సిగ్నల్ లభించడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి నూతన దిశను సూచిస్తోంది. ఎలక్ట్రానిక్స్, చిప్, సెమీకండక్టర్, డ్రోన్ రంగాల్లో అవకాశాలను విస్తరింపజేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది."*



మహిళా క్రికెటర్ శ్రీ చరణికి సీఎం ప్రోత్సాహకం

## రూ.2.5 కోట్ల నజరానా

- ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం
- గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం
- మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి
- మహిళా క్రికెటర్‌కు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్



# రైతు సంక్షేమం మా ప్రాధాన్యం

## - సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



- ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది
- ఎన్జీ రంగాతో ప్రత్యేక అనుబంధం
- రైతు ఆదాయాన్ని పెంచే సమర్థ చర్యలు
- ధాన్యంకొన్న 24 గంటల్లో రైతు ఖాతాకు జమ
- పంట బీమా, విపత్తులలో పూర్తి కాపురం
- సమర్థ నీటి నిర్వహణ, పంట భద్రత
- ఆధునిక రాజ్యాంగ సంస్థలు పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం



## 16నెలల్లో మనం చేసిన.. మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి



- పనిచేసిన కార్యకర్తలను గుర్తించి నామినేటెడ్ పదవులిస్తున్నాం
- శవరాజకీయాలకు వైకాపాకు వెన్నతో పెట్టిన విద్య
- వైసిపి ఫేక్ ప్రచారాలను సమర్థవంతంగా తిప్పకొట్టండి
- కూటమి కార్యకర్తలతో కలసికట్టుగా ముందుకు సాగండి
- కళ్యాణదుర్గం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్

సీఎం చంద్రబాబు అనుభవం, మంత్రి లోకేష్ సమర్థతతో..

# అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న ఏపీ

- ఏపీని చూసి పొరుగు రాష్ట్రాలు అసూయపడే రోజు దగ్గరలోనే వుంది: మంత్రి లోకేష్
- కార్యకర్తలే టీడీపీ బలం.. దుష్ప్రచారాలకు సమాధానం చెప్పండి
- అనంతపురం అంటే టీడీపీ.. టీడీపీ అంటే అనంతపురం
- సంక్షేమ పథకాల ఫలితం ప్రజల దాకా చేరాలి
- కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్





# పెట్టుబడుల ప్రవాహం.. అభివృద్ధి వేగం!

## - రాష్ట్రంలో క్లస్టర్ వారీ విధానంలో పారిశ్రామికాభివృద్ధి

- **మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధి**
- **రూ.1.01 లక్ష కోట్లు పెట్టుబడులు.. 85,870 ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం**
- **12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సీఎం చంద్రబాబు**
- **ఎలక్ట్రానిక్స్, చిప్, డ్రోన్ రంగాలకు ప్రోత్సాహం.. టెక్ హబ్‌గా ఏపీ లక్ష్యం**
- **విశాఖ-తిరుపతి-అమరావతి మెగా సిటీలు.. మాస్టర్ ప్లాన్లతో అభివృద్ధి వేగం**
- **కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో పెట్టుబడుల వేగవంతం.. పారదర్శక అనుమతులు లక్ష్యం**
- **విశాఖలో నవంబర్ 14-15న పెట్టుబడుల సదస్సు.. భారీ పెట్టుబడుల ఆశలు**
- **ల్యాండ్ బ్యాంక్ సిద్ధత, ప్రైవేట్ భూముల భాగస్వామ్యం - పరిశ్రమల స్థాపనకు ఊతం**
- **రిలయన్స్, ఇండిచిప్, బిర్లా, నవయుగ పెట్టుబడులు - ఏపీ వైపు దిగ్గజాల దృష్టి**
- **16 నెలల్లో రూ.8.08 లక్షల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్.. 7 లక్షలకుపైగా ఉద్యోగాలు**

**అమరావతి, నవంబర్ 7(ఎల్లో సింగం):**
పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడంతో పాటు...అవి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పరిశ్రమల కోసం అవసరమైన భూములు..విద్యుత్ లభ్యత కూడా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 26 పరిశ్రమలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఎస్ఐపీబీ ఆమోదించింది. వీటి ద్వారా రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా 85,570 ఉద్యోగాలు దక్కనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 16 నెలల్లో జరిగిన 12 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా మొత్తంగా రూ.8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05,870 ఉద్యోగాలు రానున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా చూడటం అధికారుల బాధ్యత. పెట్టుబడిదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుని సమయం వృధా కాకుండా తక్షణం ఆమోదం తెలియచేయాలి. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి. క్షేత్ర స్థాయిలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులను త్వరితగతిన వచ్చేలా శ్రద్ధ పెట్టాలి. గత పాలకులు భూమి కేటాయించినా ఇప్పటికీ ప్రారంభం కాని ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయో సమీక్షించాలి. ఏ ప్రాజెక్టులైనా నిర్మాణ పురోగతి లేకపోతే అనుమతులు రద్దు చేయాలి. ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలి. భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. చిప్, సెమీ కండక్టర్లు, డ్రోన్ వంటి పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో సుమారు 15 పారిశ్రామిక జోన్లను ఏర్పాటు చేసుకుని... క్లస్టర్ వారీ విధానంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు ఇస్తుంది. ఇలాంటి వాటిని గుర్తించి ప్రమోట్ చేయాలి. కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు కొంచెం ఆలస్యమైనా... రాష్ట్ర ప్రభుత్వం వైపు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పెట్టుబడులు చేజారకుండా చూడాలి. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలపై సంప్రదింపులు జరుపుదాం. పారిశ్రామిక అవసరాల నిమిత్తం... పరిశ్రమలకు విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. కేంద్రంతో కలిసి పని చేసే అంశాన్ని పరిశీలించాలి. ఇక ప్రభుత్వం కూడా పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేసుకోవాలి. అలాగే ఎవరైనా ప్రైవేట్ ల్యాండ్ ఓనర్లు తమ భూములను పరిశ్రమలకు, కంపెనీలకు ఇవ్వడానికి ముందుకు వస్తే.. అలాంటి వారిని ప్రోత్సహించాలి."అని ముఖ్యమంత్రి అన్నారు

### మెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లు

"రాష్ట్రంలో మూడు మెగా సిటీలు అభివృద్ధి చేయాలి. అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను మెగా సిటీగా అభివృద్ధి చేయాలి. అలాగే తిరుపతి, అమరావతి నగరాలను కూడా మెగా సిటీలు చేయాలి. ఇప్పటికే అమరావతికి మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతి మెగా సిటీలకు కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి.

ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చూడాలి. ఈ మేరకు టూరిజం, ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖలు సమన్వయం చేసుకుని ఈ మెగా సిటీలు అభివృద్ధి జరిగేలా చూడాలి. అలాగే వీటికి టౌన్ షిప్స్ ఇంటిగ్రేషన్ జరగాలి, నివాసయోగ్యమైన నగరాలుగా తీర్చిదిద్దాలి. గూగుల్ డేటా సెంటర్ వల్ల విశాఖకు మరిన్ని కంపెనీలు, పరిశ్రమలు రానున్నాయి. భవిష్యత్తులో విశాఖకు వచ్చే కంపెనీలకు భూ లభ్యత ఉండేలా చూసుకోవాలి. టూరిజం అభివృద్ధికి ఆతిధ్య రంగాన్ని ప్రోత్సహించాలి.

ప్రముఖ బ్రాండ్ లకు చెందిన హోటళ్లు నిర్మించేలా చూడాలి. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. దీనికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేసుకోవాల్సి ఉంది. ఈ మేరకు మూడు కారిడార్లకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తాం. బీచ్ టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయాలి."అని సీఎం చెప్పారు.

### పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలి

ఈ నెల, 14,15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమల్లో వేగంగా శంకుస్థాపనలు జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు ఆయా జిల్లాల్లో పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తామని తెలిపారు.

ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇక ఇటీవల తాను జరిపిన విదేశీ పర్యటనల్లో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించానని.. వారు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని.. అలాగే భాగస్వామ్య సదస్సుకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు. విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసం శెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### 12వ ఎస్ఐపీబీలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు

- రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ -రూ.202 కోట్లు -436 మందికి ఉద్యోగాలు.
- ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.700 కోట్లు -1,000మందికి ఉద్యోగాలు.
- ఎన్‌పీఎస్‌పీఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.2,081 కోట్లు -600మందికి ఉద్యోగాలు
- క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ -రూ.1,154 కోట్లు -1500మందికి ఉద్యోగాలు
- ఎస్‌సీఐసీ వెంచర్స్ ఎల్ఎల్పీ -రూ.550 కోట్లు -1130మందికి ఉద్యోగాలు.
- ఇండిచిప్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ -రూ.22,976 కోట్లు -1241మందికి ఉద్యోగాలు.
- ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ -రూ.150 కోట్లు -2,000మందికి ఉద్యోగాలు
- మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ -రూ.110 కోట్లు -700మందికి ఉద్యోగాలు
- క్వార్బ్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.115 కోట్లు -2000 మందికి ఉద్యోగాలు
- కె.రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.2,172 కోట్లు -9,681మందికి ఉద్యోగాలు
- విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.2,200 కోట్లు -30వేలమందికి ఉద్యోగాలు
- ఐ స్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.119 కోట్లు -2,000మందికి ఉద్యోగాలు
- ఎస్ఏఈఎల్ సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ -రూ.1728 కోట్లు -860మందికి ఉద్యోగాలు
- నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ -రూ.7972 కోట్లు -2,700మందికి ఉద్యోగాలు
- మైరా బే వ్యూ రిసార్ట్స్ -రూ.157 కోట్లు -980మందికి ఉద్యోగాలు.
- విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.51 కోట్లు -750మందికి ఉద్యోగాలు
- సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.1247 కోట్లు -1,100 మందికి ఉద్యోగాలు
- సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ -రూ.8570 కోట్లు -1000మందికి ఉద్యోగాలు
- వాల్టన్ ల్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1682 కోట్లు -415 మందికి ఉద్యోగాలు
- ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ -రూ.44,000 కోట్లు -3000 మందికి ఉద్యోగాలు
- వాసంగ్ ఎంటర్ ప్రైజెస్ -రూ.898 కోట్లు -17,645మందికి ఉద్యోగాలు
- బిర్లాను లిమిటెడ్ -రూ.240 కోట్లు -588మందికి ఉద్యోగాలు
- సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ -రూ.1,090 కోట్లు -1250మందికి ఉద్యోగాలు
- భారత్ డైనమిక్స్ -రూ.489 కోట్లు -500మందికి ఉద్యోగాలు
- డాజ్కో ప్రైవేట్ లిమిటెడ్ -రూ.1234 కోట్లు -1454మందికి ఉద్యోగాలు
- శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.12 కోట్లు -1500 మందికి ఉద్యోగాలు

## శ్రీ చరణికి సీఎం ప్రోత్సాహకం

# రూ.2.5 కోట్ల నగదు నజరానా



- **ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం**
- **గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం**
- **మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి**
- **మహిళా క్రికెటర్‌కు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్**



**అమరావతి, నవంబర్ 7(ఎల్లో సింగం):** మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ. 2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘన స్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు... ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీ చరణికి స్వాగతం పలికారు.




# రైతు సంక్షేమం మా ప్రాధాన్యం

## - సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

- **ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది**
- **ఎన్జీ రంగాతో ప్రత్యేక అనుబంధం**
- **రైతు ఆదాయాన్ని పెంచే సమర్థ చర్యలు**
- **ధాన్యంకొన్న 24 గంటల్లో రైతు ఖాతాకు జమ**
- **పంట బీమా, విపత్తులలో పూర్తి కాపురం**
- **సమర్థ నీటి నిర్వహణ, పంట భద్రత**
- **ఆధునిక రాజ్యాంగ సంస్థలు పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం**




**గుంటూరు, నవంబర్ 7(ఎల్లో సింగం):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంటూరులో ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంత్యుత్సవాల ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని రైతు సంక్షేమంపై తన ప్రభుత్వ దృక్పథాన్ని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తెలిపారు, రైతు సంక్షేమం మా ప్రథమ లక్ష్యం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందేలా అన్ని చర్యలను చేపట్టుతున్నాం. వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత మాకు ఉంది.

### ఎన్జీ రంగాతో ప్రత్యేక అనుబంధం

చంద్రబాబు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ వ్యవసాయ యూనివర్సిటీకి ఎన్జీ రంగా పేరు పెట్టాం. విభజన తర్వాత నవ్యాంధ్రలో కూడా వ్యవసాయ వర్సిటీకి ఆయన పేరు సమర్పించాం. రూరల్ డెవలప్‌మెంట్‌లో పీహెచ్‌డీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు, రంగా రచనలు మరియు అధ్యయనాలు నాకు అమూల్యమైన స్ఫూర్తి ఇచ్చాయి. 33ఏళ్ల వయసులోనే ఆయన ఆంధ్ర రైతాంగ ఉద్యమాన్ని నడిపించి, రైతుల హక్కుల కోసం అడ్డంకులను తొలగించారు. 50 ఏళ్లపాటు పార్లమెంటులో సేవలు అందించిన ఆయన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చేరడం గౌరవకరమే, అని గుర్తు చేశారు.

### రైతు సంక్షేమంలో అగ్రగామి ప్రభుత్వం

చంద్రబాబు పేర్కొన్నారు, "తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం. 2014–19 మధ్య వ్యవసాయ రంగం జీఎస్‌డీపీలో 16.6% వృద్ధి సాధించింది. గత ఐదు సంవత్సరాల్లో అది 10%కి తగ్గింది. 2024–25లో మేము దానిని 15.45%కి పెంచాము. గత ప్రభుత్వ కాలంలో రైతులు రోడ్డుపై పడిపోతే, నిధుల కొరతతో రబీ ధాన్యం కొనుగోలు చేయలేకపోయారు. మనం ఆర్థిక సమస్యల మధ్య కూడా 55.79 లక్షల టన్నుల ధాన్యాన్ని రూ.12,857 కోట్లకు కొనుగోలు చేసి 8 లక్షల రైతుల ఖాతాల్లో 24 గంటల్లో నగదు జమ చేశాం. 'అన్నదాత సుఖీభవ్' పథకంలో ప్రతి రైతుకు రూ.7,000 జమ చేశారు.

### పంట బీమా, విపత్తుల సహాయం

ముఖ్యమంత్రి చెప్పారు, "ప్రభుత్వ యంత్రాంగం, టెక్నాలజీ వినియోగంతో తుఫాన్, విపత్తుల నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. 2014–19లో హెక్టారుకు రూ.20,000 అందిస్తే, గత ప్రభుత్వం దానిని రూ.17,000కి తగ్గించింది. ఎన్డీయే ప్రభుత్వం రాగానే పంట బీమా మొత్తం మొత్తాన్ని రూ.25,000కి పెంచి, 95% రైతుల కోసం చెల్లించాము. మామిడి, పొగాకు, కోకో, కాఫీ, మిర్చి, టమాటా, ఉల్లితో సంబంధిత ప్రత్యేక సాయం కూడా అందించాం."




నీటి భద్రత, సమర్థ వ్యవస్థాపన

"సమర్థ నీటి నిర్వహణ, ముందస్తు చర్యల వల్ల రిజర్వాయర్లు 95% నిండినవి. రైతుల పంటలకు గిట్టుబాటు ధరను అందించడం, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీలు, ఎస్సీ–ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, మిగతా రైతులకు 50–90% సబ్సిడీలు అన్ని మేము అందిస్తున్నాం. రైతులు ఆత్మహత్యలు చేయకూడదు, కష్టాల్లో మేము ప్రతి విధంగా అందిస్తున్నాం. పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం మరియు రసాయనాల నియంత్రణలతో రైతుల ఆదాయం పెరుగుతుంది," అని సూచించారు.

### క్రియాశీలత, సాంస్కృతిక అవగాహన

క్రియాశీల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు "ఆధునిక రాజ్యాంగ వ్యవస్థలు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భానికి మంత్రి కె అచ్చెన్నాయుడు, ఎంపీ లావుకృష్ణదేవరాయలు, వ్యవసాయ యూనివర్సిటీ అధికారులు, వ్యవసాయ నిపుణులు, అధికారులు హాజరయ్యారు.

## 16నెలల్లో మనం చేసిన..

# మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- పనిచేసిన కార్యకర్తలను గుర్తించి నామినేటెడ్ పదవులిస్తున్నాం
- శవరాజకీయాలకు వైకాపాకు వెన్నతో పెట్టిన విద్య
- వైసిపి ఫేక్ ప్రచారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టండి
- కూటమి కార్యకర్తలతో కలసికట్టుగా ముందుకు సాగండి
- కళ్యాణదుర్గం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్



**కళ్యాణదుర్గం, నవంబర్ 7(ఎల్లో సింగం):** గత 16నెలల పాలనలో మనం చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవాలి, ప్రజలతో మమేకం కావాలి.... ఇకపై యావత్ పార్టీ కేడర్ క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలను కలవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కేడర్‌కు పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాం. దేశంలో ఎక్కడాలేని విధంగా 4వేల పెన్షన్, చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు పథకాలను అమలు చేస్తున్నాం. ఒక్క పెన్షన్లపైనే 40వేలకోట్ల ఖర్చుపెడుతున్నాం. ఇకపై ప్రతి మూడునెలలకు ఒక కార్యక్రమం ఇస్తాం. వీటన్నింటినీ సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రతిపక్షంలో ఉన్నపుడు అనేక కేసులు పెట్టించుకుని ఇబ్బందిపడ్డారు, దెబ్బలు తిన్నారు, పనిచేసేవాళ్లను గుర్తించేందుకే ఈరోజు ఉత్తమ కార్యకర్తలతో భేటీ అవుతున్నాం.

పార్టీని నిర్లక్ష్యం చేయవద్దు

పార్టీ సభ్యత్వం, మన టిడిపి, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ వంటి కార్యక్రమాల్లో ప్రతిభ చూపినవారిని గుర్తించే వేదిక ఇది. ఇది ఇక్కడితో ఆగదు, మరింత ముందుకు తీసుకెళ్తాం, ఇప్పుడు మన టిడిపి వచ్చింది. పనిచేసిన వారిని జల్లెడబట్టి నామినేటెడ్ పదవులు ఇస్తున్నాం. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో కేడర్ భాగస్వాములు కావాలి, ప్రజలకు దగ్గర కావాలి. మన పార్టీలో చేసింది చెప్పుకోలేని జబ్బు ఉంది. మనం అధికారంలోకి వచ్చాక చేసింది చెప్పుకోం. నాతో సహా ప్రజలకోసం ఏదో చేద్దామని తప్ప చేసింది చెప్పుకోం. జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కియా మోటార్స్ తెచ్చినప్పటికీ ప్రజలకు చెప్పుకోలేకపోవడం వల్లే 2019లో ఓడిపోయాం. అధికారంలో ఉన్నపుడు సహజంగానే వత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఎక్కడకు వెళ్లినా చివరికి తిరిగిరావాల్సింది పార్టీవద్దకే. పార్టీ శాశ్వతం అన్న విషయాన్ని కార్యకర్తలు మరువద్దు. ఎట్టి పరిస్థితుల్లో పార్టీని నిర్లక్ష్యం చేయొద్దు.

### చేసింది చెప్పకపోవడమే బలహీనత

రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఆ నియోజకవర్గంలో కేడర్ను కలిశాకే అధికారిక కార్యక్రమానికి వెళ్తున్నా. చంద్రబాబు కూడా ఎంత పని వత్తిడి ఉన్నా కార్యకర్తలతో మాట్లాడాకే తిరిగివెళ్తున్నారు. కార్యకర్తలంతా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. దేవుడు కూడా అందరి సమస్యలు, కోర్కెలు, తీర్చలేరు. అంతమాత్రాన అలక వహించవద్దు. మనది పెద్ద ఉమ్మడి కుటుంబం. మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి. పార్టీలో అంతర్గతంగా నేను జగన్ పైకంటే ఎక్కువగా మీ కోసం పోరాడతాను. పార్టీలో సంస్కరణలు తెచ్చేందుకు పోరాడాను. కొంతమంది పనిజరగకపోతే సోషల్ మీడియా ఎక్కుతున్నారు, అది మంచి పద్ధతి కాదు. మనం పోరాడాల్సింది మన రాజకీయ ప్రత్యర్థి వైసిపితో మాత్రమే. మనలో ఉన్న బలహీనత చేసిన మంచిని సరిగా చెప్పలేం. వైసిపి వాళ్లు  చేయనిది కూడా బలంగా చెబుతారు.

### వైసిపి శవరాజకీయాలు...

వైసిపి వారికి శవరాజకీయాలు వెన్నతోపెట్టిన విద్య. శ్రీకాకుళం గుడి ఘటనలో 9మంది చనిపోయారు. స్వామిని ప్రజలవద్దకు తీసుకెళ్తామని 94సంవత్సరాల పాండా 20కోట్లు పెట్టి గుడికట్టారు. ఘటన జరిగిన వెంటనే నేను, కేంద్రమంత్రి రామ్మోహన్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్న, అనితమ్మ హుటాహుటిన అక్కడకు వెళ్లాం. వైసిపి వాళ్లు అది కూడా పాండా వ్యాఖ్యలను ఎడిట్ చేసి పర్మిషన్ కు అప్లయ్ చేస్తే ఇవ్వలేదని ఫేక్ చేశారు,  మన తెలుగుబిడ్డ, క్రికెటర్ శ్రీచరణిని 3నెలల క్రితం విశాఖలో కలిశాను. బాగా ఆడాలని ప్రోత్సహించాను. వరల్డ్ కప్‌లో విజయం సాధించాక చెల్లెమ్మకి మంచి రివార్డు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈలోగానే వైకాపా వారు అక్కడ కూడా కులం ప్రస్తావన తెచ్చేందుకు ప్రయత్నించారు. ఈరోజు ఉండవల్లిలో శ్రీచరణి నన్ను కలిసినపుడు 24గంటలు ఎలా కష్టపడుతున్నారని అడిగింది. రాజకీయాల్లో మార్పు తేవాలంటే కష్టపడి పనిచేయక తప్పదు. గతంలో 32మంది కమ్మ డిఎస్పీలకు ప్రమోషన్ ఇచ్చామని తప్పుడు ప్రచారం చేశారు. చివరకు నలుగురు మాత్రమే ఉన్నారని తేలింది. బాబుగారిని ఆదర్శంగా తీసుకొని అలసట వీడి ముందడుగు వేయండి. ప్రతిపక్షంలో ఉన్నా, అధకారంలో ఉన్నా ఆయన రేయింబవళ్లు కష్టపడతారు. ఇటీవల నేను ప్రధానిని చూసి ఆశ్చర్యపోయా. 75ఏళ్ల వయసులో కూడా ఎంతో కష్టపడుతున్నారు. అందుకే వారిలో వయోభారం కనపడదు.

### గతంలో పడిన కష్టాలను మరువద్దు

పార్టీలో సమస్యలుంటే పరిష్కరించడానికి ఎంపి, ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జి మంత్రి, నేను ఉన్నా. నేను కూడా ఇకపై వారానికి ఒకరోజు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటా. పార్టీ పిలుపు ఇచ్చే అన్ని కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలుచేస్తూ, చేసింది సమర్ధవంతంగా జనంలోకి తీసుకెళ్తే 2029 ఎన్నికల్లో కూడా జయం మనదే. అధికార గర్వం, అహంకారం వీడి టీమ్ వర్క్‌గా పనిచేయాలి. మంత్రులందరం రాష్ట్రానికి మేలు చేయాలనే తపనతో పనిచేస్తున్నాం. అధికారంలోకి వచ్చాం కదా అని గతంలో మనం పడిన కష్టాలను మరువద్దు. నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఎటెంప్టివ్ మర్డర్ కేసుపెట్టారు. చంద్రబాబుని 53రోజులు బంధించారు. ఉత్తమ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం. నామినేటెడ్‌లో ఇప్పుడు మొదటిరౌండ్ మాత్రమే పూర్తయింది. మరో రౌండ్ ఉంది, కంగారు వద్దు. పనిచేస్తూ వెళ్తే పార్టీ మిమ్మల్ని కచ్చితంగా గుర్తిస్తుంది. నేను మర్చిపోయినా చంద్రబాబు మిమ్మల్ని మర్చిపోరు.

### కూటమి కార్యకర్తలతో కలసివెళ్లండి

చిన్నచిన్న విభేదాలున్నా కూటమి పార్టీల కార్యకర్తలతో కలసికట్టుగా ముందుకెళ్లాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంలో ప్రధానమంత్రిని నాయకత్వాన్ని భేషరతుగా బలపరుస్తున్నాం. భవిష్యత్తులో కూడా మూడు పార్టీలు కలిసే ఉంటాయి. వైసిపి ఫేక్ ప్రచారాన్ని పట్టించుకోవద్దు. అధికారం పోయాక వారు అసెంబ్లీనుంచి పారిపోయారు. బాబుగారు సింహంలా సింగిల్‌గా నిలబడి పోరాడారు. నాయకుడంటే అలా ఉండాలి.  వైసిపిఫేక్ బ్యాచ్‌ని ఎవరూ నమ్మరు. ఎర్రబుక్కును ఎగతాళి చేసినవారి పరిస్థితి ఏమిటో మీరంతా చూస్తున్నారు. పార్టీ కేడర్ ను ఇబ్బందులు పెట్టిన వారెవరినీ వదిలే ప్రసక్తిలేదు.  కార్యకర్తలంతా రేయింబవళ్లు కష్టపడాలి. కలసికట్టుగా పనిచేద్దాం, పోరాడదాం. నేను, బాబుగారు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో తిరుగుతాం. ఓర్పు సహనంతో ముందుకెళదాం. మీ ఎమ్మెల్యే ప్రజలకు ఏదో చేయాలనే తపనతో ఉన్నారు. ఆయనకు ఇవ్వడం తప్ప చేయి చాపే అలవాటులేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు గంభీరంగా ఉన్నాయి. 12లక్షల కోట్ల అప్పు ఉంది. ముఖ్యమంత్రి సమర్ధతవల్లే నెగ్గుకురాగలుతున్నాం. ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని యువనేత లోకేష్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టిజి భరత్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం పార్లమెంటు ఇన్చార్జి వెంకటశివుడు, జోనల్ కోఆర్డినేటర్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) తదితరులు పాల్గొన్నారు.













## సీఎం చంద్రబాబు అనుభవం, మంత్రి లోకేష్ సమర్థతతో..

# అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న ఏపీ

- ❑ ఏపీని చూసి పొరుగు రాష్ట్రాలు అసూయపడే రోజు దగ్గరలోనే వుంది: మంత్రి లోకేష్
- ❑ కార్యకర్తలే టీడీపీ బలం.. దుష్ప్రచారాలకు సమాధానం చెప్పండి
- ❑ అనంతపురం అంటే టీడీపీ.. టీడీపీ అంటే అనంతపురం
- ❑ జగన్ రెడ్డి తన సొంత కార్యకర్తల్నే మరచిపోయాడు
- ❑ సంక్షేమ పథకాల ఫలితం ప్రజల దాకా చేరాలి
- ❑ మూడు పార్టీలు కలిసే ఏపీ అభివృద్ధికి నాంది: లోకేష్
- ❑ కల్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్



**కల్యాణదుర్గం, నవంబర్ 7(ఎల్లో సింగం):** సీఎం చంద్రబాబుకి ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని సమర్థంగా ముందుకు నడిపిస్తున్నారు. ఏపీని చూసి పొరుగు రాష్ట్రాలు అసూయపడే రోజు తీసుకువస్తాం. టీడీపీ కార్యకర్తలు వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా టీడీపీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో మొన్నటి కడప మహానాడులో కార్యకర్తలే మా అధినేత అని ప్రకటించాం. ఆ సిద్ధాంతానికి అనుగుణంగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హృదయపూర్వక నమస్కారాలు. కార్యకర్తలు నడిపించే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీనే. నాకు అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్లు లేరు. స్వర్గీయ ఎన్టీఆర్ గారు నాకు కోటి మంది టీడీపీ కుటుంబ సభ్యులను ఇచ్చారు. పసుపు జెండా, రంగును చూసినా మనకు ఎమోషనే. కార్యకర్తలను చూసి ఉత్సాహం తెచ్చుకున్న వ్యక్తి మీ లోకేష్. ఆనాడు పుంగనూరులో చూశాం. స్థానిక ఎన్నికలు జరుగుతుంటే అంజిరెడ్డి తాత పార్టీ కోసం వీరోచితంగా పోరాడారు. పార్టీ కోసం పోరాడిన మంజులారెడ్డి, చెన్నుపాటి గాంధీనే నాకు స్ఫూర్తి. జిల్లా పర్యటనలకు వచ్చినప్పుడు నేను కానీ, సీఎం కానీ ముందుగా కార్యకర్తలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటున్నాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటికి రూ.135 కోట్లు ఖర్చు చేశాం. మీకు నేను ఎంత చేసినా తక్కువే. ఐదేళ్లు వైసీపీపై పోరాడారు.

**చంద్రబాబుకి ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని సమర్థంగా ముందుకు నడిపిస్తున్నారు**

ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పెట్టారు. నాపై అక్రమ కేసులు పెట్టారు. పాదయాత్రలో ఇబ్బందులకు గురిచేసినా కార్యకర్తలు అండగా నిలిచారు. నన్ను నడిపించారు. ఎక్కడికి వెళ్లినా స్వాగతం పలికారు. ఇప్పుడు అందరూ వస్తారు. ఆ రోజుల్లో బయటకు రావాలంటే భయం. ఎక్కడ ఇబ్బంది పెడతారో, కేసులు పెడతారో అని. పక్కనే ఒక ఇల్లు ఉంది చూశారా.. లైటే లేదు. అదీ తెలుగుదేశం పార్టీ దెబ్బ. టీడీపీ అనంతపురం.. అనంతపురం అంటే టీడీపీ. మా కుటుంబాన్ని మీరు ఆశీర్వదించి దీవించారు. ఎన్టీఆర్‌ని, హరికృష్ణని, బాలకృష్ణని గెలిపించారు. జిల్లాకు ఎంత చేసిన తక్కువే. మొన్నటి ఎన్నికల్లో సూపర్ మెజార్టీ ఇచ్చారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంది. అయినా చంద్రబాబుకి ఉన్న అనుభవంతో సమర్థంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. గత పాలకులు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు తీసుకుంటే.. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.వెయ్యి పెంచింది. వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు పెన్షన్ అందిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రం ఈ విధంగా పెన్షన్లు అందించడం లేదు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, బస్సు పథకం అందిస్తున్నాం.

**ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నాకు సవాళ్లు అంటే ఇష్టం. అందుకే విద్యాశాఖను ఎంచుకున్నా. మంగళగిరిలో మొదటిసారి పోటీచేసినప్పుడు ఓడిపోయాను. అనేక రకాలుగా అవమానించారు. మొన్నటి ఎన్నికల్లో 91వేల మెజార్టీతో గెలిచా. అక్కడి నుంచి సౌండ్ లేదు. డీఎస్సీపైనా అనేక విధాలుగా మాట్లాడారు. 150 రోజుల్లో నిర్వహించి నియామకాలు చేపట్టాం. అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నాం. మన పిల్లల భవిష్యత్ కోసం సీఎం గారు కష్టపడుతున్నారు.

**ఏపీని చూసి పొరుగు రాష్ట్రాలు అసూయపడే రోజు తీసుకువస్తాం**

ఎన్నాళ్లు పక్కన ఉన్న తమిళనాడు, కర్ణాటక, తెలంగాణను చూసి అసూయపడతాం. ఏపీని చూసి పొరుగు రాష్ట్రాలు అసూయపడే రోజులు తీసుకువస్తాం. నియోజకవర్గ అభివృద్ధి కోసం సురేంద్రబాబు సొంత నిధులు ఖర్చు చేస్తున్నారు. ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించడం ద్వారా 76 మంది ఉపాధ్యాయులుగా నియమితులు అయ్యారు. పనిచేసే వారిని నేను ప్రోత్సహిస్తా. మనం ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలి. మన డిక్షనరీ నుంచి అహంకారం అనే పదాన్ని తీసేయాలి. అహంకారంతో పక్కన ఉన్న ఇంట్లో లైటే వెలగడం లేదు.

అబద్ధాలు చెప్పడం వైసీపీ దిట్ట

చంద్రబాబుని అనేక రకాలుగా అవమానించారు. మా తల్లిని అవమానించారు. ఎవరినీ వదిలిపెట్టేది లేదు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో 9 మంది భక్తులు చనిపోయారు. ఆలయం నిర్వాహకులు పాండా గారు మాట్లాడిన మాటలపై ఫేక్ వీడియో తయారుచేసి దుష్ప్రచారం చేశారు. గతంలో ఒకే సామాజికవర్గానికి చెందిన 34 మందికి డీఎస్పీ ప్రమోషన్లు ఇచ్చారని దుష్ప్రచారం చేశారు. పార్టీ నేతలు అలక వీడాలి.

**ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం**

మహిళల జోలికి వెళితే ఉపేక్షించేది లేదు. మహిళలను అందరూ గౌరవించాలి. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా లాంటి పదాలను విడనాడాలి. టీడీపీ, జనసేన, బీజేపీ.. మూడు పార్టీలు కలిసికట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నాయి. పదిహేనేళ్ల పాటు మనం కలిసికట్టుగా కృషి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుదామని పవనన్న చెబుతున్నారు. ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశాలో ప్రభుత్వ కొనసాగింపు వల్ల అభివృద్ధి జరిగింది. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసికట్టుగా ముందుకు వెళ్తాయి.

**జగన్ రెడ్డి ఏనాడు సొంత కార్యకర్తలను పట్టించుకోలేదు**

శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా వదిలిపెట్టం. జగన్ రెడ్డి ఏనాడు సొంత కార్యకర్తలను పట్టించుకోలేదు. కార్యకర్తలకు కనీసం చేయి అందించడరు.. కనీసం ఒక్క ఫోటో ఇవ్వరు. సొంత కార్యకర్త కారు కింద పడి చనిపోతే పక్కన పడేసి వెళ్లిపోయారు. దీనిని అందరూ గమనించాలని, కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సమావేశం అనంతరం టీడీపీ కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

ఈ సమావేశంలో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి టీజీ భరత్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివుడు, జోనల్ కోఆర్డినేటర్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో తీరిన వీల్ చైర్ల కొరత

- మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి 50 వీల్ చైర్ల అందజేత
- ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా అందించిన రవికాంత్ రమణ
- గతంలో పాలకులు ప్రభుత్వాసుపత్రిని ఏమాత్రం పట్టించుకోలేదన్న ఎమ్మెల్యే
- సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్న ఎమ్మెల్యే

అనంతపురం ఎల్లోసింగం

అనంతపురం సర్వజనాసుపత్రిని గత ప్రభుత్వంలో పాలకులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల... ప్రజలు ఇబ్బందులు పడ్డారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి మీనాక్షి ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ 50 వీల్ చైర్లను, ఆదిత్య అనే మరో దాత 10మిల్క్ ఫీడింగ్ మిషన్లు అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా వీటిని ఆసుపత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, సూపరిండెంట్ సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, రత్నమయ్య, ఆర్ఎంఓ హేమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని... వాటిని ప్రాధాన్యత వారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వీల్ చైర్ల సమస్య ఉందని చెప్పిన వెంటనే రవికాంత్ రమణ స్పందించారన్నారు. ఆయనకి ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆస్పత్రిలో ప్రతిరోజు 2వేల మందికి పైగా అవుట్ పేషెంట్లు వస్తున్నారని, 1200 మంది ఇన్ పేషెంట్లు ఉన్నారన్నారు. అయితే ఆసుపత్రికి మాత్రం కేవలం 650 మంది పేషెంట్లకు మాత్రమే బడ్జెట్ వస్తోందన్నారు. అయినప్పటికీ మంత్రి సత్య కుమార్ చొరవ వలన సిఎస్ఆర్ ఫండ్స్ తో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తున్నామన్నారు. ఇప్పటికే సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆసుపత్రిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. మదర్ మిల్క్ బ్యాంకు ని ఏర్పాటు చేశామని.. ప్రస్తుతం ఇందులో 160 లీటర్ల వరకు పాలు స్టాక్ ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పిల్లలకే కాకుండా ప్రైవేట్ ఆస్పత్రిలో పిల్లలకు కూడా వీటిని అందిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే కానీ ఇతర ప్రజాప్రతినిధులు కానీ ఎవరు ఆసుపత్రి వైపు తిరిగి చూడలేదన్నారు. ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో తనతో పాటు ఎంపీ అంబికా ఇతర ప్రజా ప్రతినిధులు ఆసుపత్రి పై అనునిత్యం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. గతం కంటే ఇప్పుడు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కోసం కలెక్టర్ ను ఐదు కోట్లు కావాలని కోరినట్లు చెప్పారు. ఆ నిధులు వస్తే ఇక్కడ మరిన్ని సౌకర్యాలు వస్తాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, బెస్త పవన్ కుమార్, కార్పొరేటర్ బాలాంజనేయులు, కాశీ విశ్వేశ్వర దేవాలయ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సరిపూటి రమణ, టిడిపి సీనియర్ నాయకులు సింగవరం రవి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, దాడి శ్రీనివాసులు, మున్వర్, మణికంఠ బాబు, మహమ్మద్ రఫీ, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బంగారు వలస పాఠశాలను సందర్శించిన

### ఎంఈఓ..2 కూర్మినాయుడు

వంగరాజాంఎల్లోసింగం

వంగర మండలంబంగారువలస గ్రామంలో ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి...2 మీసాల కూర్మినాయుడు శుక్రవారం సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం 3,4,5 తరగతుల విద్యార్థుల తెలుగు ,ఇంగ్లీష్ ,సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 1,2, తరగతుల విద్యార్థులతో ముచ్చటించి వారి నుంచి ఇంగ్లీష్ రైమ్స్ ను పాడించి వారికి కొన్ని ఆట..పాటలతో రైమ్స్ ను కృత్య బోధన (యాక్టివిటీ ) చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూర్మినాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన నేర్పే విధంగా మరింతగా కృషి చేయాలన్నారు.ఈనెల 10 నుంచి జరగనున్న ఎస్ఏ..1 పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. పాఠశాలల పనితీరు, విద్యార్థి సామర్థ్యాల పట్ల జిల్లా బృందాలు ఈనెల 17 నుంచి జిల్లావ్యాప్తంగా సందర్శిస్తాయని, ఉపాధ్యాయులు పాఠశాల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని కూర్మి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి ఎం .గణపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గారావు, ఉపాధ్యాయులు బి. నిరంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.




## మెంతా తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### ఎద్దుల విజయ సాగర్

నందలూరు ఎల్లోసింగం



ఇటీవల నందలూరు మండలంలో కురిసిన భారీ వర్షాల దాటికి నందలూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వరి పంట పూర్తిగా నీటిలో మునిగిపోయి నేలమట్టమైనది అని. దీని వలన మండలంలోని రైతులు పూర్తిగా నష్ట పోయారు అని. కష్టపడి పండించిన పంట తమ కళ్ళ ముందే నేలమట్టం కావడంతో మండలంలోని రైతులందరూ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు అని.సత్వరమే మండలంలోని రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజునీ వ్యవసాయ సంబంధిత అధికారులను మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ను రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్ పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో

## చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య

చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించి కన్సన్ డిపార్ట్మెంట్స్ కు పంపించి త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
సుమారుగా 115 అర్జీలు రాగా పెన్షన్ 20 అర్జీలు ఇళ్ల స్థలాలు 90 అర్జీలు ఇతర సమస్యలు 5 అర్జీలు.ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శ్రీ మద్దులూరి మహేంద్రనాథ్ గారు,%ూవీజ% చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు గారు చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, నాగేశ్వరరావు తేలప్రోలు, మొహిద్దిన్, శివ నాగమల్లేశ్వరి, బోయిన శివ, జంగిలి రాముడు, కారంపూడి పద్మిని , మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు




### ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే ప్రజా దర్బార్ యొక్క ముఖ్య ఉదేశ్యమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతులు రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం సాధ్యం

### రాష్ట్ర తెదేపా మహిళ కార్యదర్శి ముప్పిడి సుజాత సురేష్





ఎచ్చెర్ల ఎల్లోసింగం

ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు మండలం తాళ్ళవలస....
పంచాయతీలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈకార్యక్రమం లో ఆమె పాల్గొని ముందుగా వందేమాతరం గేయం 150 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా వందేమాతరం గేయన్ని ఆలపించి.. అనంతరం గ్రామసభలో గ్రామంలో ఉన్న సమస్యలపై సిసి రోడ్లు, డ్రైనేజీలు, పశు సంరక్షణ కొరకు, మరియు విత్తనాలు పాడిపంటల గురించి, బాల్య వివాహాలు గురించి, అన్ని సమస్యలపై చర్చించడం జరిగింది. అనంతరం జనగణమన గీతం పాడుకొని సభ ముగించడం జరిగింది .ఈకార్యక్రమంలో.%జుఇ% సర్పంచ్ ముప్పిడి మురలీమోహన్ రావు గారు, కూటమి నాయకులు దారపు రెడ్డి కూర్మా రావు గారు, నాయుడు, కోటి ,రాధ, మరియు సచివాలయ సెక్రెటరీ విజయలక్ష్మి గారు ,%ఎ=ూ% రాజేశ్వరి గారు , అన్ని డిపార్ట్మెంట్ వారు కలిసి మరియు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ఔన్నత్యాన్ని పెంచే దిశగా నడుచుకోవాలి

## జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పిలుపు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: వందేమాతరం గీతం స్ఫూర్తితో భారత దేశ ఔన్నత్యాన్ని పెంచే దిశగా ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పిలుపు నిచ్చారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపై తెచ్చిన మహోజ్వల మంత్రం వందేమాతరం గీతమని కొనియాడారు. స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన వందేమాతరం జాతీయ గీతం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎన్.సి.సి., స్కౌట్, పాఠశాల విద్యార్ధుల మధ్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడాల్సిన ఆవశ్యకతను, స్ఫూర్తిని నింపుకునేలా వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటోపాధ్యాయ రాయడం జరిగిందని చెప్పారు. ఈ గీతం ఇచ్చిన శక్తితో ప్రతి పౌరునిలో




ఉద్యమ స్ఫూర్తి పెరిగిందని అన్నారు. దాన్ని దేశం మొత్తం కూడా నాటి నుండి నేటి వరకు ఆలపించడం జరుతుందని, ప్రతీ పాఠశాలలో ఆ గీతాన్ని ఆలపిస్తూ ప్రతీ రోజు గుర్తు చేసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. స్వాతంత్ర్యం రాక మునుపు, వచ్చిన తరువాత కూడా దాని విలువ మరింత పెరుగుతుందని అన్నారు. ఈ గీతం స్ఫూర్తితో నిరంతరం భారతమాతకు సేవలు అందించాలని, మనందరం కూడా దేశ ఔన్నత్యాన్ని పెంచే విధంగా, ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా నడుచుకోవాలని అన్నారు. అలాగే దేశానికి మంచి సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా. ఎం.శ్రీరాములు, ఎన్.సీ.సీ, స్కౌట్, పాఠశాల విద్యార్థులు, కోచ్ లు, ఉపాధ్యాయులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 1ఎం1బి గ్రీన్ సిగ్నల్ అకాడమీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

కుప్పం నవంబర్ 7(ఎల్లోసింగం) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 1ఎం1బి గ్రీన్ సిగ్నల్ అకాడమీ ఆధ్వర్యంలోద్రవిడ విశ్వవి ద్యాలయం, కుప్పంలో శు క్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో సుమారు 15 ప్రముఖ కంపెనీలు పాల్గొని, వందలాది




నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాయి. కార్యక్రమానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , ఏ పి ఎస్ ఆర్ టి సి ఉపఅధ్యక్షులు పీఎస్ మునిరత్నం , పి ఎం కే ఉడా చైర్మన్ సురేష్ , అలాగే టిడిపి నాయకులు పాల్గొన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు దిశగా కుప్పం నియోజకవర్గంలో ఇలాంటి జాబ్ మేళాలు నిరంతరం కొనసాగిస్తాం నాయకులు పేర్కొన్నారు.



అందరికీ నమస్కారం. సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు అన్న బోండా ఉమామహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు మరియు పిలుపుమేరకు ఈరోజు 61వ డివిజన్లోని బాంబే కాలనీ హెచ్ బ్లాక్ ఏరియాలో వందేమాతర గేయం 150 సంవత్సరాలు ఆయన సందర్భంగా వందేమాతర గేయాన్ని డివిజన్ నాయకులు అధికారులతో కలిసి సచివాలయం సిబ్బందితో కలిసి పాడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇట్లు.... సెంట్రల్ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు మీ దాసరి ఉదయశ్రీ యాదవ్

# వ్యవస్థాపకులు ఎం.డి రజాక్ బ్రదర్స్, ఆధ్వర్యంలో

## రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ

### జెడ్పి హై స్కూల్ రుద్రంపూర్ నందు ఉచిత కంటి శిబిరం ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ నందు. ఖమ్మం శరత్ మాక్సివిజన్మరియు హైదరాబాద్హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ది. 07/11/20025 శుక్రవారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు జెడ్పి హై స్కూల్ రుద్రంపూర్ నందు ఉచితంగ మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు, హ్యాండ్లూమ్ టెక్స్టైల్ అడిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆఫ్రిద్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాము పాల్గొని, వారి చేతుల మీదుగా ఉచిత కంటి పరీక్షలు ప్రారంభించడమైనది, ఈ కార్యక్రమంలో జిఎం శాలెం రాజు మాట్లాడుతూ రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి, మనకున్న దాంట్లో పేదలకు దానం చేసి సేవ గుణం అలవర్చుకున్న రజాక్ అండ్ బ్రదర్స్ కుటుంబ సభ్యులకు అభినందించడం జరిగింది, అలాగే రజాక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఈరోజు రుద్రంపూర్ జడ్పీ హైస్కూల్ నందు ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, రుద్రపూర్, గౌతమ్ పూర్, ధన్బాద్, అలాగే చుట్టుపక్కల మండలాల, గ్రామాల, నుండి ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకోవడం జరిగింది, రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరానికి



సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపిన సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్, ఈ కార్యక్రమంలో సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్, ఫాతిమా రజాక్, అభిలాష్,జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి లక్ష్మి, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, భీముడు, పోచం శ్రీనివాస్, మోహన్ రెడ్డి, ప్రభాకర్, దాసరి రవీందర్, పంచాయతీ సెక్రెటరీ నరేందర్, నాగరాజు, కుమార్, బడే రమేష్, కొలిపాక సత్యనారాయణ, సి.డి రమేష్, జక్కుల సత్యనారాయణ, చిరంజీవి, రాజేశ్వరరావు, రాము, రవి, కొలుగురి శ్రీనివాస్,ఈశ్వర్, హరీష్, రామ్ సందీప్, రవి, హరి, శివ, రాజేష్, ప్రదీప్, కసర్ల సమ్మయ్య, కొలుగురి వెంకటస్వామి, బడే రమేష, వెంకటేశ్వర్లురాజేశ్వరరావు,రాజశేఖర్, రామారావు, మిత్రులు, శ్రేయోభిలాషులు రుద్రంపూర్, గౌతమ్ పూర్,ప్రజలు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మెంతా తుఫాను వల్ల నష్టపోయిన

## చేనేత అన్నలకు భరోసాగా కూటమి ప్రభుత్వం

మొంథ తుఫాను కారణంగా దెబ్బతిన్న చేనేత అన్నలకు భరోసాగా కూటమి ప్రభుత్వం మన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మన గౌరవ ఎమ్మెల్యే శ్రీ మద్దూరి మాల కొండయ్య గారు. చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్ గారు. 50 కేజీల



బియ్యం. 1 కేజీ కందిపప్పు. 1 కేజీ పంచదార . ఉల్లిపాయలు 1 కేజీ ఉల్లగడ్డలు 1 కేజీ నూనె ప్యాకెట్ . రేషన్ డీలర్ల కు అక్కడి నాయకులకి చెప్పి ఇప్పించడం జరిగింది.

# నూతన అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ

## చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య





చీరాలఎల్లో సింగం నూతన అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొలుసు పార్థసారధి గారు. మోంతా తుఫాన్ ప్రభావంతో ఎటువంటి ప్రాణ నష్టం చోటు చేసుకోకుండా సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో బాపట్ల జిల్లా యంత్రాంగం అద్భుతంగా పనిచేసిందని బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో రెండు కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న నూతన అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణానికి మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే కొండయ్య తో కలిసి భూమి పూజ చేసారు. నూతన అగ్నిమాపక కేంద్ర శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ తుఫాను ప్రభావాన్ని ఎదుర్కోవడంలో ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది, ఫైర్ అధికారులు ఎనలేని కృషి చేశారని, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా సహాయక చర్యలుసహాయక చర్యలో పాల్గొని వరదల్లో కొట్టుకుపోతున్న వారి ప్రాణాలను కాపాడి ఎనలేని కృషి చేసారని అన్నారు. తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఇప్పటికే పంట నష్టాల వివరాలను సేకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారు, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శ్రీ మద్దులూరి మహేంద్రనాథ్ గారు, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత గారు,కూటమి నాయకులు ఫైర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వందేమాతరం గేయం



వంగర రాజాం ఎల్లో సింగం వందేమాతరం గేయానికి నేటికి 150 సంవత్సరాలు పూర్తి ఐన సందర్భముగా శుక్రవారం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణ లో విద్యార్థులు వందేమాతరం పూర్తి గేయం ను ఆలపించారు. వంగర %వా×% షేక్ శంకర్ మరియు పోలీస్ సిబ్బంది వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ బెవర ఈశ్వరరావు యాజమాన్య సభ్యులు పారినాయుడు ... తదితరులు ఆద్వర్యం లో భారత్ మాతకు జై అనే నినాదంతో భక్తి భావముతో సగర్వంగా వందేమాతర గేయం ను ఆలపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే దగ్గుపాటి

**-2వేల మంది టీడీపీ సానుభూతిపరుల పింఛన్లు తొలగించారు**

**-అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే**

**-వివిధ సమస్యలపై 58 అర్జీలు స్వీకరణ**

**-తమ ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం ఎల్లో సింగం

గత ఐదేళ్లలో ఒక అనంతపురం నగరంలోనే 2వేల మంది టీడీపీ సానుభూతిపరుల పింఛన్లు తొలగించారని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ఇవాళ అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు, టిడిపి కార్యకర్తలు వచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా పింఛన్ల తొలగింపు పై ఎక్కువగా అర్జీలు ఉన్నాయి. అలాగే రెవెన్యూ, వైద్య పరమైన సమస్యల మీద అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ టిడిపికి అనుకూలంగా ఉన్నారని తెలిస్తే చాలు పింఛన్లు తొలగించడం, ఇతర పథకాలు అందకుండా చేశారన్నారు. చాలామందిపై కేసులు పెట్టడం, దాడులు చేయడం వంటివి కూడా చేశారన్నారు. టిడిపి ప్రభుత్వంలో అలాంటి కక్ష సాధింపులు ఉండకూడదని.. పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం పరిష్కార వేదిక నిర్వహించాలని ఆదేశించాలన్నారు. ఇందులో భాగంగానే ప్రతి శుక్రవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉంటుందన్నారు. ఇప్పటివరకు 453 అర్జీలు పరిష్కరించినట్లు తెలిపారు. ఇవాళ వచ్చిన 58 అర్జీలను తగిన పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. వైసిపి నాయకులకు కక్ష సాధింపులు, కుట్ర రాజకీయాలు తప్ప మరొకటి తెలియవన్నారు. మెడికల్ కళాశాలను పిపిపి మోడల్లో నిర్మిస్తుంటే అవి ఎక్కడ పూర్తవుతాయో, ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఆందోళన వారిలో కనిపిస్తోందన్నారు. 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు పెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని.. అయితే 16 నెలల్లోనే మళ్లీ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెట్టారన్నారు. అక్రమ మద్యం ద్వారా మూడు వేల కోట్ల రూపాయలు దోచేసారని.. ఇప్పటికే చాలామంది నేతలు అరెస్ట్ అయ్యారన్నారు. అసలు ఇలాంటి నాయకులు రాజకీయాల్లో ఎలా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు పద్ధతి మార్చుకోకపోతే ఉన్న 11 సీట్లు కూడా మిగలవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, చల్లా లక్ష్మి ప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

## చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



చీరాలఎల్లో సింగం

ఇప్పటివరకు 590 మందికి 5.85cr సీఎం సహా నిధి చీరాల నియోజకవర్గం నందు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సహకారంతో అందించడం జరిగింది.

**బాధితులకు అండగా సీఎం సహాయనిధి**

చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 80 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 48,12,835/- CMRF చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి , చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో %ూవీజ% చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు తెలుగుదేశం, జనసేన ,బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా కంచికచర్ల మార్కెట్ యార్డ్‌లో

## సిసిఐ పత్తి కొనుగోలు కేంద్ర ప్రారంభం..



కంచికచర్ల, ఎల్లో సింగం రిపోర్టర్

రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ, కంచికచర్ల మార్కెట్ యార్డ్ నందు సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, బయ్యర్ బాల నరసింహ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ రాజబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, “రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా పత్తి కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలి. కూటమి ప్రభుత్వం రైతు పక్షాన నిలుస్తోంది. ఎక్కడా రైతు అసంతృప్తి వ్యక్తం కాకుండా చర్యలు తీసుకుంటాం” అని హామీ ఇచ్చారు.ఇటీవల రాష్ట్రంలో సంభవించిన అకాల తుఫాను, వరదల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, 12 శాతం తేమ కలిగిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. “ఇది అత్యవసర పరిస్థితి. రైతులు ఇప్పటికే నష్టాల్లో ఉన్నారు. వారి పక్షాన నిలవడం ప్రభుత్వ బాధ్యత” అని ఆమె స్పష్టం చేశారు.ఈ కేంద్రం ద్వారా స్థానిక రైతులకు తక్షణమే మద్దతు ధరతో పత్తి విక్రయించే అవకాశం లభించనుంది. రైతులు తమ పంటను నేరుగా కేంద్రానికి తీసుకెళ్లి, న్యాయమైన ధర పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు, రైతులు, రైతు నాయకులు, కూటమి నేతలు, స్థానికులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన కిషోర్



మచిలీపట్నం ::7/11/225:: ఎల్లో సింగం న్యూస్

ఈరోజుల్లో పుట్టినరోజంటే చాలు.. యువత ఫ్రెండ్స్ తో సరదాగా తిరగడం, పార్టీలు చేసుకోవడం అలవాటుగా మారిపోయింది. కానీ, చల్లపల్లికి చెందిన ఈ యువకుడు మాత్రం తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేశారు. చల్లపల్లి నుండి మచిలీపట్నం వెళ్లి “మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్” గ్రూప్ ద్వారా రక్తదానం చేసి, తన పుట్టినరోజును ఈ విధంగా సెలబ్రేట్ చేసుకుంటున్నాను అని చెప్పారు వి. కిషోర్. ఇప్పటికి 7 సార్లు రక్తదానం చేశానని, భవిష్యత్తులో మరిన్నిసార్లు రక్తదానం చేస్తానని సుధాకర్ తెలిపారు. ధన్యవాదాలు కిషోర్

# కింజంగి గ్రామంలో

## పకృతి వనరులు కేంద్రం ప్రారంభం మాస్టర్ ట్రైనర్ పద్మ



వంగర రాజాం ఎల్లో సింగం

వంగర: మండలం లో కింజంగి గ్రామంలో ప్రకృతి వనరులు కేంద్రం రాజాం డివిజన్ పరిధిలోనీ మాస్టర్ ట్రైనర్ పద్మ శుక్రవారం ప్రారంభించారు. ప్రకృతి వనరులు కేంద్రం అనగా రైతులు కు అన్ని పంటలు పై వచ్చే తెగుళ్లు కు ,పురుగులు నివారణ కోసం అవసరం అయిన కషాయాలు ఈ కేంద్రం లో తయారు చేసే సెంటరుసెంటరును ఐ సి ఆర్ పి వేమిరెడ్డి పోలీనాయుడు నిర్వహిస్తారు. రైతులు స్వయం గా కషాయాలు తయారు చేసుకోలేరు. కాబట్టి i కేంద్రం లో తయారు చేసి రైతులు కు తక్కువ ధర తో రైతులు కు సప్లై చేయడం జరుగుతుంది అన్నారు రైతుకు ఎక్కువ ఖర్చు తో కూడిన రసాయనిక ఎరువులు పురుగు మందులు అవసరం లేకుండా తక్కువ ఖర్చు తో పంటలు పండించవచ్చు దీనిని రైతులు వినియోగించుకోవాలి అనిమాస్టర్ ట్రైనర్ పద్మ యూనిట్ ఇన్చార్జి సింహాద్రి నాయుడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు VAA సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మంత్రి సీతక్క,ఎమ్మెల్సీ విజయశాంతితో కలిసి ఎన్నికల ప్రచారం

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయచున్న వి.నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), రాష్ట్ర శాసనమండలి సభ్యులు విజయశాంతి లు బోరబండ డివిజన్లో విస్తృత ప్రచారం గావించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్లో శుక్రవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచ సుజాతనగర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు సునాయాసం-కొత్వాల.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సునాయాసమైనదని కొత్వాల అన్నారు.అన్నీ వర్గాల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలుపుతున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నవీన్ యాదవ్ కి అన్నీ వర్గాల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలుపుతున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నవీన్ యాదవ్ కి ప్రజలు, మహిళలు మద్దతు తెలుపుతున్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు,పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్,కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కేటిపిఎస్ రిటైర్డ్ ఏడీఈ వై. వెంకటేశ్వరరావు,కాపా శ్రీనివాసరావు,ఎస్ కే అబీద్,చిమట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేసిన

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం వందేమాతరం రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ విద్యా చందన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు.ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.

# శ్రీహరిపురం/ఆర్ఆర్ కాలనీ లోవైద్య శిబిరం



**వంగర రాజాం ఎల్లో సింగం**

వంగర మండలం అరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీహరిపురం దేవకివాడఆర్ఆర్ కాలనీలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో సుమారుగా 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనటువంటి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వేడినీళ్లు కాచుకొని త్రాగాలని అలాగే మన పరిసర ప్రాంతాల్ని పరిశ్రమంగా ఉంచాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎం సరస్వతి. ఎం ఎల్ హెచ్ పి. హేమ ని. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.

# ఐదవ వార్డు లో అభివృద్ధి పనులకు భూమిపూజ

## సాయిరాంకాలనీ, డ్రైవర్స్ కాలనీలలో 12 లక్షల వ్యయం తో రోడ్లు కాలువలు

### 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత



మధురవాడ:ఎల్లో సింగం

మధురవాడ: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఐదవ వార్డ్ లో అభివృద్ధి పనులు చాలా చురుగ్గా జరుగుతున్నాయని కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు అయిన మొల్లి హేమలత అన్నారు. ఈరోజు సాయిరాం కాలనీ డ్రైవర్స్ కాలనీ లలో గల పలు అభివృద్ధి పనులకు ఆమె భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు మరియు మెట్ల మార్గాలు ఏర్పాటు చేయమని స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టిలో పెట్టడం జరిగిందని అలాగే గత కౌన్సిల్ సమావేశాలలో వినతి పత్రాలు ద్వారా జీవీఎంసీ మేయర్, కమిషనర్ కు కూడా తెలియజేయడం జరిగిందని, అందుకుగాను వార్డులో పలు అభివృద్ధికి పనులకు నిధులు మంజూరయ్యాయని అందులో భాగంగా ఈరోజు కొండవాలు ప్రాంతాలైన సాయిరాం కాలనీ డ్రైవర్స్ కాలనీ శారద నగర్ కాలనీ శివశక్తి నగర్ కాలనీలలో రోడ్లు కాలవలు మెట్ల మార్గాలు పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు లక్ష్మణరావు, ఏఈ తిరుమలరావు, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు స్థానిక నాయకులు బొడ్డేపల్లి రంగారావు, ఆవాల నీలయ్య, కర్రీ సన్యాసిరావు, రోణంకి నారాయణరావు స్థానిక మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంచికచర్లలో ప్రజా దర్బార్

## ప్రజల సమస్యలను నేరుగా విన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**కంచికచర్ల, ఎల్లో సింగం రిపోర్టార్**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచికచర్లలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రత్యక్షంగా వినతులను స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను విని స్పందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు "ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరి పరిష్కారం కావడమే ప్రజా దర్బార్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి ఒక్కరి అభ్యర్థనను జాగ్రత్తగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం," అని తెలిపారు. విద్యుత్, త్రాగునీరు, పంట నష్టాలు వంటి పలు అంశాలపై ప్రజలు వినతులు సమర్పించగా, అధికారులు వాటిని నమోదు చేసి నివేదికలు తయారు చేశారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అక్కడికక్కడే కొందరి సమస్యలను పరిష్కరించగా, మిగతా సమస్యలను త్వరితగతిన పరిష్కరించమని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మండల అధికారులు, కూటమి నాయకులు, సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు వివరించగలిగినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.

# హొళగుందలో సీజనల్ హాస్టల్స్ ప్రారంభం

## వలస విద్యార్థుల ఆశకిరణం సీజనల్ హాస్టల్స్




ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 7

వలస విద్యార్థులకు సీజనల్ హాస్టల్స్ ఆశ కిరణం లాంటివని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దిలీప్ కుమార్ ఎం ఈ ఓ లు సుధారాణి, కబీర్ సాబ్ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన హొళగుందలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమగ్ర శిక్ష సౌజన్యంతో అంబేద్కర్ సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మరియు వరలక్ష్మి సెల్ఫ్ హెల్ప్ గ్రూపు ఆధ్వర్యంలో నిర్వహించు సీజనల్ హాస్టల్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు వలస వెళ్లితే వారి పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సీజనల్ హాస్టల్స్ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని సూచించారు హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు చెరువులు బావులు ఎల్ఎల్సీ కాలువలకు స్థానాల కోసం వెళ్లకుండా ఇక్కడే స్నానం చేయాలని జరగరానిది ఏదైనా జరిగి ప్రమాదాలు సంభవిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు లక్ష్మప్ప తుకారాం రేణుక జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు కబీర్ సాహెబ్ ఎంపీపీ ఎస్ టెన్త్ వార్డు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య రెడ్డి, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు సిహెచ్ నాగరాజ్, ఎమ్మార్సీ సిబ్బంది, సీజనల్ హాస్టల్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలి...

## భక్తుల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి- జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-
దేవాలయంకు వచ్చే భక్తులకు ప్రశాంత వాతావరణం ఉండాలని, అలాగే భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. కార్తీక మాసం నేపథ్యంలో సోమవారాల్లో శివా లయాల్లో అధిక సంఖ్యలో భక్తులు హాజర య్యే అవకాశం ఉన్నందున, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేక సమయాల్లో ఏ చర్యలు తీసుకుంటున్నారో ముందుగా తమకు తెలియజేయాలని అన్నారు. ప్రతీ దేవాలయం వద్ద పరిశుభ్రత పాటించాలని, సాధ్యమైనంత వరకు ఉచిత ప్రసాదం భక్తులకు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.భక్తుల భద్రత దృ ష్ట్యా కలెక్టర్ కార్యాలయ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ దేవాదాయ శాఖ అధికా రులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ దేవాలయాలకు విచ్చేసే భక్తుల సంఖ్యను ప్రతీ రోజూ నమోదు చేయాలని, ఇందుకు సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకొని ఏఐ ద్వారా భక్తుల సంఖ్యను లెక్కించవచ్చని సూచించారు. దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవచ్చని, కెమె రాలను ప్రధాన కేంద్రానికి అనుసంధానం చేయాలని అన్నారు. సీసీ కెమెరాలు ఉన్న వాటి యూజర్, పాస్వర్డులను తమకు అం దజేయాలని అన్నారు. ప్రతి దేవాలయం వద్ద 100 మందికి మించి భక్తులు హాజరైతే, అటువంటి ప్రదేశాల్లో దైవసేవ చేసే వాలం టీర్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గర్భగుడి లోపల పట్టే భక్తుల సంఖ్య ఆధా రంగా భక్తులను లోపలకి అనుమతించాలని తెలిపారు. భక్తులు క్యూ లో వెళ్లేందుకు బారికేడింగ్ అవసరమని, గర్భగుడి లోపల భక్తుల సంఖ్యకు అనుకూలంగా గేట్లను ఏర్పాటుచేయాలని అన్నారు. అపరిమిత సంఖ్యలో హాజరయ్యే భక్తులు ఉన్నచోట ఎక్కువ సంఖ్యలో వాలంటీర్లను నియమిం చి భక్తులను విడిచిపెట్టేలా చూడాలని అ న్నారు. ఎన్ సీసీ, స్కౌట్ విద్యార్థులకు శిక్ష ణ ఇచ్చి వారిని రద్దీగా ఉండే దేవాలయాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించా రు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఏఎస్పీ వి.మనీ షా రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి బి. రాజ్ కుమార్, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం...

## ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ ను అధిగమించవచ్చు - డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ప్రతీ ఒక్కరూ క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని,ముందస్తు స్క్రీనింగ్ తో క్యాన్సర్ ను జయించవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యశాఖ అధికారులు,సిబ్బంది పాల్గొని ఆరోగ్యకర జీవనశైలి,క్యాన్సర్ రహిత నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ సమాజంలో జీవన ప్రమాణాలు పెరగడం,జీవన శైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత వ్యాదులు(దీర్ఘ కాలిక వ్యాదులు) పెరుగుతున్నాయని బిపి,షుగర్ లతో పాటు ఈ రోజుల్లో క్యాన్సర్ కేసులు కూడా నమోదు అవుతున్నాయని అన్నారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది క్యాన్సర్ స్క్రీనింగ్ పక్కగా,పారదర్శకంగా నిర్వహించి నోటి,రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రాధమిక లక్షణాలు సత్వరమే గుర్తించాలని తద్వారా పిఓయు లో తుది నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్స అందించి పర్యవేక్షణ చేయాలన్నారు.తద్వారా క్యాన్సర్ ముప్పు నుండి తప్పించవచ్చని పేర్కొన్నారు.జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు కార్యక్రమంలో మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ లక్ష్యంగా ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్.సిడి4.0 సర్వే నిర్దేశించిన లక్ష్యాలు చేరేలా నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా. విజయమోహన్,ఎన్.సి.డి పిఓ డా. జగన్మోహనరా వు,ప్రోగ్రాం అధికారులు డా. రఘు కుమార్, డా.కౌశిక్, లీలారాణి, ఉషా రాణి,డెమో లు,కార్యాలయ సిబ్బంది పాల్గొ న్నారు.

# గిరిజన పీజీఆర్ఎస్‌కు 12 వినతులు

- ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-
గిరిజన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 12 వినతులు అందినట్లు జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లాలో తొలిసారిగా స్థానిక ఐటీడిఏ గిరిమిత్ర హాలులో గిరిజన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం శుక్రవారం పీఓ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజనుల వ్యక్తిగత, సామాజిక, అభివృద్ధి సంబంధిత సమస్యలను నేరుగా సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో ఉంచి పరిష్కారం పొందేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. అందువల్ల ఐటీడీఏ పరిధిలోని గిరిజనులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.కాగా ఈ కార్యక్రమంలో అందిన సమస్యల్లో కొన్ని వివరాలు ఇలా..కురుపాం మండలం కుంచేమానుగూడ నుంచి మండంగి ప్రసాదరావు అర్జీని అందిస్తూ తమ గ్రామానికి విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. జీయ్యమ్మవలస మండలం మరువాడ నుంచి ఆరిక చంద్ర శేఖర్ మాట్లాడుతూ నిడగళ్లుగూడ, చినతోలుమండగూడ, పెద్ద దొడ్డి గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాలను పూర్తిచేయాలని కోరారు.కురుపాం మండలం. నీలకంఠాపురం నుంచి గ్రామస్తులు దరఖాస్తును అందిస్తూ 23 కుటుంబాలు ఉన్న తమ గ్రామానికి ఏడు విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ పి.మురళీధర్, ఐటీడిఏ పరిధిలోని అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలి

హొళగుంద, ఎల్లో సింగం



హొళగుంద ప్రభుత్వం జూనియర్ కళాశాల మైదానంలో శ్రీ భక్త కనకదాస్ 538వ జయంతి సందర్భంగా విద్యార్థులకు అట పోటీలు వ్యాస్ రచన క్విజ్ పోటీలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, కేజీబీవీ ఎస్ ఓ దివ్యభారతి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో క్రీడ పోటీలు నిర్వహించారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని తెలిపారు క్రీడల్లోని ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని వారు తెలియజేశారు క్రీడలతోపాటు చదువు కూడా ముఖ్యమని వారు అన్నారు ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రుల తమ ఉపాధ్యాయుల తమ ఊరు పేరు నిలబెట్టాలని వారు విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు శేషప్ప, ఎస్కే గిరి,పంపన్న గాదిలింగప్ప మల్లికార్జున స్వామి,మరిమల్ల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం.సి సి ఐ. ఏర్పాటు చేయాలి

## చంద్రుగొండ మండలం తాసిల్దార్‌కి వినతి పత్రం అందచేత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
చంద్రుగొండ మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షుల వారాధి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు మరియు మండల కమిటీ సభ్యుల.విన్నపములు చంద్రుగొండలో పత్తి కొనుగోలు కేంద్రం సిసిఐ ఏర్పాటు చేయాలి గతంలో సిసిఐ కేంద్రం నడిచినది తిరిగి ప్రారంభించగలరని కోరుచున్నాము మార్కెట్ యార్డులో గతంలో జిల్లా కలెక్టర్ మార్కెట్ కమిటీ ఎమ్మెల్యే తమరు మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే జామాయిల్ మొక్కలు ఇతర మొక్కలు తొలగించారు కానీ అవి మళ్లీ ఇగురు వచ్చినవి పూర్తిస్థాయిలో తీసివేసి మార్కెట్ యార్డ్ ని శుభ్రపరచి మార్కెట్ యార్డ్ లాగా దాని తయారు చేయాలని కోరుతుమార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రము మరియు ధాన్యం కొనుగోలు కేంద్రము వెంటనే ఏర్పాటు చేయాలని రైతులు విన్నవించుకుంటున్నారు

ప్రతి క్వింట ధర పదివేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుచున్నారు. వరి ధాన్యం ఏ గ్రేడు 3900 పాతిక రూపాయలు బి గ్రేడ్ 3700 మద్దతు ధర ఇవ్వాలని రైతులు అందరం కలిసి డిమాండ్ చేస్తున్నాము మార్కెట్ యార్డులో వే బ్రిడ్జి నిర్మించలి చంద్రగొండ మండలంలో సాదాబైనామ మరియు వారసత్వ భూములకు వెంటనే మంజూరు చేయాలని. ప్రభుత్వ భూములకు పట్టా హక్కులు కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారు వారి హామీని తక్షణమే అమలు చేయగలరని ఎస్సీ బీసీ ఓసి ముస్లిం రైతులకు భూమిపై హక్కు కల్పించ ప్రార్థన వ్యవసాయేతర భూములకు ఇంటి పన్ను రసీదు మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వామిత్ర యాజమాన్య హక్కు పత్రం కల్పించగలరని సీతయ్య గూడెం ప్రాజెక్టు అలుగు నిర్మాణాన్ని బ్రిడ్జిని కాలువలను వెంటనే పునర్దించాలనితెలుగుదేశం పార్టీ మండల కమిటీ చంద్రుగొండ తెలుగు రైతు మండల కమిటీవారాధి సత్యనారాయణ చాపల మడుగు వెంకటేశ్వర్లు పరమేశ్వరరావు.కిలారు ప్రసాదు చిరుమామిళ్ల కిరణ్.సిహెచ్ కిరణ్. విజయలక్ష్మి. కొదుమూరి సత్యనారాయణ.లాలు మోహన్ రావు.శేఖర్ మోహన్ రావు. బేటి సోమయ్య.వేణు. వెంకటి వెంకటాచారి.తన్నీరు లక్ష్మీనారాయణ.నెక్కడుపు రామారావు.రాములు.



రాంబాబు. సాగర్.మల్లేష్. కిషన్. సీతారాములు. నాగరాజు. సత్యం రాచర్ల వెంకటేశ్వర్లు. బాలు. కోటేశ్వరరావు. శోభన్నమ్మ. రాధా. కౌసల్య. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. మరియువరి పత్తి రైతులు. నందమూరి హమాలి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,

### మల్లు రవి,ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఇంచార్జ్ మల్లు రవి , ఐడిసి చైర్మన్ ముువ్వ విజయ్ బాబు తోపాటు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు బోరుబండ ప్రాంతంలో 366 , 368 ,369 బూత్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికి పర్యటిస్తూ , కార్నర్ మీటింగ్లలో పాల్గొంటూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు .ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు.గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని కోరారు అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్దిరాజు , రమేష్ ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు . వారికి మంత్రి పొంగులేటి వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## నియోజకవర్గ రోడ్ల పరిస్థితులను ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ కి వివరించిన ప్రభుత్వ విప్,



నందిగామ, ఎల్లో సింగం రిపోర్టర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు శుక్రవారం నాడు నియోజకవర్గ పర్యటనలో భాగంగా నందిగామ చందాపురం బైపాస్ అండర్పాస్ వద్ద ఆర్ అండ్ బి (రోడ్లు మరియు భవనాలు) శాఖ చీఫ్ ఇంజనీర్ మాధవి సుకన్య నకలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు, ఉప రహదారుల పరిస్థితులను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలు, రోడ్ల దుస్థితి, వర్షాకాలంలో ఏర్పడుతున్న ప్రమాదాలను ప్రస్తావిస్తూ, తక్షణమే వాటిపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఇంజనీర్ గారికి తెలియజేశారు.

“ప్రజల రవాణా సౌకర్యం, భద్రత మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. రోడ్ల పరిస్థితిపై స్పష్టమైన నివేదిక ఆధారంగా వెంటనే మరమ్మతులు,అభివృద్ధి పనులు చేపట్టాలి” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పర్యటన ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవలసినదిగా అధికారులకు తెలియజేశారు.

## దొంగతనం చేయడానికి వచ్చిన 9 మంది గ్యాంగు అరెస్ట్

### చాకచక్యంగా అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులు -అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ :గురువారం నాడు అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు,మాస్కులు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ,వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీఐ సతీష్,ఎస్సై సుమన్ కానిస్టేబుళ్ళు హుస్సేన్,అబ్బురాములు పాల్గొన్నారు.

## శ్రీ వల్లి సమేత సుబ్రమణ్యంస్వామి దేవాలయ అభివృదిక్తి 4.87 కోట్లుతో భూమి పూజ



కుప్పం నవంబర్7(ఎల్లోసింగం)

కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం గుడి వంక కొండపై కొలువైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి దేవాలయ పునర్నిర్మానానిక రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గుడి వంక ఆలయ నిర్మాణానికి రూ.4.87 కోట్లు, కొండ కింద ఉన్న గంగాధైరాశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి రూ.1.87 కోట్ల రూపాయల ను విడుదల చేశారు. రాష్ట్ర మొత్తం ఒక ఎత్తు అయితే.. కుప్పం నుండి వచ్చిన ప్రతి ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిధులను విడుదల చేస్తున్నారు. సుమారు రూ.54 కోట్లతో 11 దేవాలయాలను అభివృద్ధి చేస్తుండగా, టిటిడి తరఫున 142 దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని, ఆలయ నిర్మాణ పుణ్యకార్యంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని.. ఇందుకుగాను రాష్ట్ర సీఎంకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈకార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్. ఏపిఎస్ఆర్టిసీ ఉపాధ్యక్షులు శ్రీ పి ఎస్ మునిరత్నం మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, పి కే ఎం ఉడా చైర్మన్ డా. సురేష్ బాబు మరియు గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం ,,రెస్కో చేర్మెన్ ప్రతాప్, AMC చైర్మన్ జిఎం రాజు ,టీటీడీ బోర్డునంబర్ శాంతారామ్ ,కడ సభ్యులు రాజ్ కుమార్ గుడుపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు TM బాబు, మరియు చంద్రశేఖర్ , మరియు క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తితో భారతమాతకు సేవలు అందించాలి

- సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



వందేమాతరం గీతం స్ఫూర్తితో భారత మాతకు సేవలు అందించాలని పార్వతీ పురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి పేర్కొన్నారు. వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తిచేసు కున్న సందర్భంగా శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంకిం చంద్ర ఛటో పా ధ్యాయ రాసిన వందేమాతరం గీతాన్ని దేశవ్యాప్తంగా ఆలపించుకుంటున్నామని గుర్తుచేశారు. ఈ గీతం ఇచ్చిన శక్తితో ప్రతి పౌరునిలో ఉద్యమ స్ఫూర్తి పెరిగిందని, దాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కొత్తగూడెం క్లబ్‌లో మెగా జాబ్ మేళా

### సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు పోస్టర్ ఆవిష్కరణ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : నవంబర్ 16 (ఆదివారం) రోజున కొత్తగూడెం క్లబ్ లో జరిగే “మెగా జాబ్ మేళా” పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ తేదీ.16.11.2025 (ఆదివారం ) రోజున ఉదయం 9 గంటలకు, కొత్తగూడెం క్లబ్, ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన “మెగా జాబ్ మేళా” జరుగనుందని, ఈ జాబ్ మేళా కార్యక్రమము ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో మరియు కొత్తగూడెం ఏరియా సింగరేణి వారి సహకారంతో జరుగుతుందని ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు.

ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు.

అలాగే “ మెగా జాబ్ మేళా “ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు తో పాటు కొత్తగూడెం ఏరియా ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, ఎజిఎం ( సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డివై పిఎం జి. హరీష్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సామూహిక వందేమాతరం గీతాలాపన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నందు తేదీ 07.11.2025న ఉదయం 10.00 గంటలకు వందేమాతర గీతం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భం గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన సింగరేణి ప్రధాన కార్యాలయములోని జనరల్ మేనేజర్లు, అధికారులు మరియు ఉద్యోగులు అందరూ కలిసి సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. ఈ సంధర్భముగా పలువురు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తముగా నిర్వహించే సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించాలనే కార్యక్రమం లో భాగముగా ఈ రోజు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో ఉదయం 10.00 గంటలకు సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, స్వాతంత్రోద్యమ సమయం లో భారతీయులను ఏకధాటిపై తేవటం లో ఈ గీతం ఎంతో ముఖ్య పాత్ర వహించినది అని , మాతృభూమిని కీర్తిస్తూ సాగే ఈ గేయాన్ని ప్రముఖ గేయరచయిత బంకిం చంద్ర చటర్జీ నవంబర్7, 1875 న రాశారు అని తెలిపారు. అనంతరం సింగరేణి ప్రధాన కార్యాలయములోని



జనరల్ మేనేజర్లు, అధికారులు మరియు ఉద్యోగులు అందరూ కలిసి సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమం లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(సోలార్) బి.సీతారామం, జిఎం(ఐ అండ్ పిఎం) ఎం.శ్రీహరి, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఎస్ఓటు డైరక్టర్ ఆపరేషన్స్ బి.రవీందర్, డిజిఎం(పర్సనల్) లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పొరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళా ప్రపంచ క్రికెట్ కప్ విజేతకు భారీ నజరానా

## -సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్‌పై ప్రశంసలు కురిపించిన మేడా విజయశేఖర్ రెడ్డి



నందలూరు (ఎల్లో సింగం ప్రతినిధి)

మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టులో కీలక పాత్ర పోషించిన కడప జిల్లా క్రీడాకారిణి శ్రీ చరణిను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్రీడల అభివృద్ధికి చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.మేడ విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా క్రీడాకారిణుల ప్రతిభను గుర్తించి గౌరవించడం ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు మంత్రి నారా లోకేష్ నాయకత్వానికి నిదర్శనం అని.యువత,మహిళా శక్తి,క్రీడల ప్రోత్సాహంలో మంత్రి లోకేష్ ఎల్లప్పుడూ ముందుంటారు అని తెలిపారు.రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడా రంగం కొత్త ఉత్సాహం సంతరించుకుంది అని.మహిళాక్రీడా కారిణుల ప్రోత్సాహార్థం – శ్రీచరణికి రూ.2.5 కోట్లు నగదు, గ్రూప్–1 ఉద్యోగం, కడపలో గృహ స్థలం నజరానా నిర్ణయం కడపకు గర్వకారణం మాత్రమే కాకుండా,రాష్ట్ర యువతకు ప్రేరణగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.అలాగే శ్రీ చరణి వంటి క్రీడాకారిణులు రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తెస్తున్నారు అని. ఇలాంటి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి బాటలు వేస్తోంది అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ప్రాంతీయ క్రీడాభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ అభినందనలు తెలిపారు.

# నందిగామలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



నందిగామ, ఎల్లో సింగం రిపోర్టర్

నందిగామ పట్టణం మార్కెట్ యార్డు నందు పత్తి రైతుల ప్రయోజనార్థం సెంట్రల్ కాటన్ కార్పొరేషన్ (సిసిఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ు "రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పత్తిని విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలి. బయ్యర్లు మరియు మార్కెటింగ్ శాఖ అధికారులు రైతు పక్షాన పనిచేయాలి. ఎక్కడా అసౌకర్యం లేదా అసంతృప్తి కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి," అని సూచించారు.బయ్యర్ బాల నరసింహ నాయక్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ (మార్కెటింగ్) రాజబాబు గార్లతో కలిసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన ఆమె, 12 తేమ శాతం దాటి ఉన్న పత్తిని కూడా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు.తాజాగా అకాల వర్షాలు, తుఫానుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేసిన ఎమ్మెల్యే సౌమ్య గారు, "కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షాన ఉంటుంది. రైతుల కష్టం వృథా కాకుండా వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండల కృష్ణకుమారి, మార్కెట్ కమిటీ అధికారులు,వ్యవసాయ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలి

- మానసిక శక్తి సామర్థ్యాలను రూపొందించే ఆట చదరంగం
- క్రీడాకారులు అన్ని క్రీడల్లో ప్రతిభను చాటాలి
- పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి తప్పక నేర్చుకోవాలి
- జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మనవాళ్లే ఉండాలి
- జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–

రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో గెలుపొందిన విజేతలు జాతీయస్థాయి పోటీలకు వెళతారని, అక్కడ తమ ప్రతిభతో జాతీయస్థాయిలో గెలుపొంది రాష్ట్రానికి మంచి పేరును తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మానసిక శక్తి సామర్థ్యాలను రూపొందించే ఆట చదరంగం అని, క్రీడాకారులు ఈ ఆటలోనే కాక అన్ని క్రీడల్లో తమ ప్రతిభను చాటాలని అన్నారు. ఖర్చు లేని ఆటల్లో చదరంగం ఒకటని, కావున పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి తప్పక ఈ ఆటను నేర్చుకోవాలని ఉద్బోదించారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మనవాళ్లే ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. 69వ ఏపీ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ చెస్ ఛాంపియన్ షిప్ 2025-26 పోటీలు (అండర్ 14,17,19 బాల బాలికలు) సీతానగరం మండలం జోగింపేట ఏపీ గిరిజన సంక్షేమ వసతి పాఠశాలలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చదరంగం పోటీలను ప్రారంభించి, చదరంగం ఆడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది గెలుపొందనున్న విజేతలను అభినందిస్తూ, మిగిలిన క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మరింత పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. చదరంగంలో ఆన్ లైన్ టోర్నమెంటులు జరుగుతాయని, అందులో పాల్గొని మీ క్రీడా ప్రతిభను మరింత మెరుగుపరచు కోవాలని ఆకాంక్షించారు. ప్రతీ



క్రీడాకారుడు కూడా ఆన్ లైన్ నమోదు చేసుకోవాలని, చేసుకోలేని వారిని నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యాయామ ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పోటీల ద్వారా మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని, చదరంగంతో పాటు అన్ని రకాల క్రీడల్లో ప్రతిభను కనబరుస్తూ రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లాలని, ఆ వేదికలపై ఎక్కడ చూసిన మనవాళ్లే ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి వచ్చిన క్రీడాకారులకు పార్వతీపురం మన్యం జిల్లా ఆతిథ్యం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయి చెస్ పోటీల్లో గెలుపొంది అందరినీ ఓడించి రాష్ట్రస్థాయికి చేరుకోవడం గొప్ప విషయమని అన్నారు. జీవితంలో ప్రతీ చోటా పోటీనీ ఎదుర్కోవలసి ఉంటుందని, చదరంగం దాన్ని అధిగమించే శక్తినిస్తుందని అన్నారు. చదరంగంలో ప్రతీదీ ప్రణాళికబద్ధంగా వెళ్లాల్సి ఉంటుందని, అదేవిధంగా జీవితంలో కూడా సరైన ప్రణాళిక అవసరమని కలెక్టర్ గుర్తుచేసారు. ఒక రోజుతో చదరంగం ఆడి ఊరుకోరాదని, దాన్ని నిరంతర ప్రక్రియగా మార్చుకోవాలని సూచించారు. చదరంగంలో వేసే ప్రతీ అడుగును ఆన్ లైన్ ద్వారా తెలుసుకునే అవకాశం నేడు అందుబాటులో ఉందని, కావున మొబైల్ ద్వారా ప్రతీ రోజూ కనీసం రెండు గంటల పాటు చదరంగం ఆడాలని, తద్వారా మెదడు చురుకుగా పనిచేస్తుందని హితవు పలికారు. మెదడు చురుకుగా ఉన్నవారి జీవితంలో సంభవించే ఆటుపోట్లను సులభంగా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం లభిస్తుందని అన్నారు. మానసికంగా, అత్యుత్సాహంగా ఉండే క్రీడ ఏదైనా ఉందంటే అది కేవలం చదరంగం మాత్రమేనని, అటువంటి చదరంగాన్ని జిల్లాస్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయికి చేరుకున్నారని కితాబిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించేందుకు భౌగోళికంగా కలిసొచ్చే ఆట చదరంగమని, నేడు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర క్రీడల మాదిరిగా కాకుండా ఖర్చు లేని క్రీడల్లో చదరంగం ప్రధానమని, ఇది మానసిక శక్తి సామర్థ్యాలను రూపొందించే క్రీడ కాబట్టి దీనిని తప్పనిసరిగా ప్రతీ పాఠశాలలో ప్రతి విద్యార్థి నేర్చుకొని తీరాలని అన్నారు. ప్రతి ఏడాది చదరంగం నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని, రాష్ట్రస్థాయి పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త ఆర్.తేజేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు, ఇతర అధికారులు, రాష్ట్రస్థాయిలో వచ్చిన క్రీడాకారులు, కోచ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో క్యాన్సర్‌కు దూరం

**- మెడికల్ అధికారి అపర్ణ గాయత్రి**



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**
అవగాహనతో కాన్సర్ బారిన పడకుండా దాన్ని దూరం చేయొచ్చని ఆరికతోట పీ హెచ్ సీ వైద్యాధికారి అపర్ణ గాయత్రి సూచించారు. శుక్రవారం నాయుడువలస గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సిహెచ్ భవాని ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన ర్యాలీని గ్రామ సర్పంచ్ నిడగంటి లక్ష్మీ ప్రారంభించారు. వైద్యాధికారి అపర్ణ గాయత్రి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలి, ముందస్తు పరీక్షల ద్వారా కాన్సర్ ను నివారించ వచ్చునని అన్నారు. ఇంగ్లీష్ పాఠశాల సహాయకులు, రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు మాట్లా డుతూ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను ముందస్తుగానే గుర్తించ వచ్చునని అన్నారు. ముందస్తుగా గుర్తించటంద్వారా చికిత్స సులభం అవుతుందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆరోగ్య సహాయ కులు మధు,పాఠశాల హెచ్ ఎం రెడ్డి వేణు. ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ , ఏ ఎన్ ఎమ్ భవాని , ఆశావర్కర్లు లక్ష్మీ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

# రావిరాల శబరిమల మహా పాదయాత్రకు ఘన స్వాగతం

**- పుల్లంపేట మండలంలోని పుతనవారిపల్లి శివాలయంలో స్వాముల సత్కారం**

**నందలూరు నవంబర్ 7, (ఎల్లో సింగం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా రావిరాల మండలం నుండి ప్రారంభమైన రావిరాల శబరిమల మహా పాదయాత్ర ఘనంగా సాగుతోంది. దాదాపు 80మంది అయ్యప్ప మాలధారణ స్వాములు ఈ మహా పాదయాత్రలో పాల్గొన్నారు. శబరిమలై వరకు పాదయాత్రగా బయలుదేరిన ఈ బృందం అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పుతనవారిపల్లి శివాలయం వద్దకు చేరుకున్న సందర్భంగా విశేషంగా స్వాగతం లభించింది. ఈ సందర్భంగా నందలూరు మండలానికి చెందిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు మరియు బీజేపీ నాయకులు రాచూరి మురళి, గొర్ల శ్రీనివాసులు (బాబు),విస్డమ్ స్కూల్ అధినేత వలిమి సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన్ మెహర్ ఖాన్,తుమ్మది శివ కుమార్, రావిరాల శబరిమల మహా పాదయాత్ర గురు స్వామి జి. వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, వారి బృందానికి మిఠాయి బాక్సులు అందజేశారు. స్థానిక భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాముల పాదయాత్ర విజయ వంతంగా పూర్తవ్వాలని అయ్యప్ప నామస్మరణతో ప్రార్థించారు.

# కిరపగ్రామంలో రైతులకు శిక్షణ

**సీతంపేట నవంబర్ 7 (ఎల్లోసింగం)**
సీతంపేటమండలం కిరపగ్రామంలో ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ, నాబార్డ్ ఆధ్వర్యంలోనడుస్తున్నటు మన్యం సహజ ఉత్పత్తుల కంపెనీ సీతంపేట వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలోఆచార్య ఎన్జీరంగా 125వ జన్మదిన సందర్భంగా రైతులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రబీలో పొలాలను ఖాళీ ఉంచకుండా తక్కువ పంట కాలమైనా అపరాలను సాగు చేయాలని, తక్కువనీటితో పంటను ఎలా పొందాలనే విషయాలపై పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ పి. వెంకటరావుఅవగాహన కల్పించారు. మన్యం సహజ ఎఫ్ పిఒ సిఇఒ శంకర రావు మాట్లాడుతూ ఆదివాసీఉత్పత్తులను దళారులకు అమ్మకుండా మన్యం సహజ ఉత్పత్తుల సంఘానికి విక్రయించాలని కోరారు. అనంతరం ఆచార్య ఎన్టి రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యవసాయపరిశోధన స్థానంలో కూడా శాస్త్రవేత్త పి సౌజన్య, ఆర్బికెవి శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. అనంత విహారి,యస్. స్రవంతి, విద్యార్థులు ఆచార్య ఎన్జీరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

# నిరుపేద కుటుంబాలకి వైద్యం

**- రక్త దాన శిభిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, నవంబర్ 7(ఏల్లో సింగం)**
కుప్పం పట్టణంలో ఈరోజు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం గొప్ప ప్రారంభోత్సవం ప్రభుత్వ విప్ - ఆంధ్రప్రదేశ్ శాసనమండలి, పొలిటికల్ చైర్మన్ - కుప్పం ఏరియా డెవలప్మెంట్ ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ ఏరియా హాస్పిటల్ కుప్పంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ' సంజీవిని యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ ' పేరిట ఉచితంగా చేపిస్తున్న 47 రకాల హెల్త్ చెక్ అప్ మరియు ఎన్నో కార్యక్రమాల పట్ల ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజల కోసం నిరంతరం వారికి అన్ని విధాలుగా అందేటట్టు నియోజకవర్గం ఇంచార్జ్ ప్రభుత్వ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా ఈరోజు ప్రభుత్వం ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ప్రారంభించారు నిరుపేది కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు డబ్బులు పెట్టి ప్రైవేట్ హాస్పిటల్లో చేయించుకునే స్థోమత లేక వారి పరిస్థితిని తెలుసుకొని హాస్పిటల్ లో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు నిరుపేద కుటుంబాలకి నిలువెత్తు నిదరసంగా నిలుస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపిన నియోజకవర్గ ప్రజలతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం దేశభక్తిని, ఐక్యతను జాతీయత ప్రతిబింబిస్తుంది




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**
వందేమాతరం జాతీయగీతం భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ముఖ్యమైన పాట. ఈ గీతం నేటికీ 150 వ సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్త ర్వుల మేరకు విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీస్ స్టేషన్లలో శుక్రవారం వందేమాతరం జాతీయ గేయం కార్యక్రమం పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గేయాన్ని అధికారులు, సిబ్బంది , మాజీ సైనికులు, పాఠశాల విద్యా ర్థులు సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి కోరిక మేరకు నిర్వహించడం జరిగిందని, దీని విలువను, స్ఫూర్తిని భావితరాలకు అందిం చడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జ్ఞాన ప్రసా ద్, పోలీసు సిబ్బంది, బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు రేవళ్ల కిరణ్ కుమార్, ఎస్సార్ మోహనరావు, జీవీ నాయుడు, ఎం ధర్మారావు, కే టి రావు, పి నారాయణరావు, కె శ్రీనివాసరావు, వైవి రావు, గెంబలి శ్రీనివాసరావు, వియన్ శర్మ, తదితర సంఘం సభ్యులు, డిఫెన్స్ అకాడ మీ కోమటిపల్లి పోటీ పరీక్షల విద్యార్థులు, తాంద్ర పాపారాయ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం - స్వాతంత్ర్య సమర ఐక్యతా రాగం



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
దేశ స్వాతంత్ర సమరంలో ఆసేతు భారతా వనిని ఏకంచేసి ఏకతాటిపై నడిపించిన ఐక్యతా గీతం వందేమాతరం అని నాయు డువలస పాఠశాల ఇంగ్లీష్ పాఠశాల సహాయకులు, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి.రాజు అన్నారు. చారిత్రాత్మకమైన స్వతంత్ర సమరంలో దేశభక్తి పారవశ్యంతో ప్రతివారి నోటా నినాదమై బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన గీతం వందేమాతరం గీతం రచన చేసి 150 సంవత్సరాల పూర్తి చేసుకు న్న నేపథ్యంలో నాయుడువలస పాఠశాల లో హెచ్ ఎం రెడ్డి వేణు ఆధ్వర్యంలో సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వందే మాతరం గీత రచయిత బకించంద్ర చటోపాధ్యాయా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. జాతీయ జెండాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. వందే మాతరం గీతాన్ని సామూహిక గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ , కృష్ణం నాయుడు,ఎన్ వి రమణ విద్యార్థులు పాల్గొన్నారు

# రుద్రంపూర్ మెగా వైద్య శిబిరంలో అఫ్రీద్‌కు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7(ఎల్లో సింగం ప్రతినిధి) :**
జెడ్పి హై స్కూల్ రుద్రంపూర్ నందు రాజ్ మహమ్మద్ జాన్ బి, సేవా సంస్థ ఉచితంగ మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న హ్యాండ్లూమ్ టెక్స్టైల్ అడిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అఫ్రీద్,ను ఖమ్మం శరత్ మాక్సివిజన్, హైదరాబాద్ హాస్పిటల్ టెక్నీషియన్స్, యాజమాన్యం శాలువాతో సత్కరించడం జరిగింది అఫ్రీద్, ఈ మధ్యన గ్రూప్-2 అధికారిగా ఉద్యోగంలో జాయిన్ అవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్, ఫాతిమా రజాక్, జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి లక్ష్మి, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, భీముడు, పోచం శ్రీనివాస్, ప్రభాకర్, దాసరి రవీందర్, చిరంజీవి, ఈశ్వర్, హరీష్, రామ్ సందీప్, రవి, హరి, శివ, రాజేష్, ప్రదీప్, రాజేశ్వరరావు,రాజశేఖర్, రామారావు, మిత్రులు, శ్రేయోభిలాషులు రుద్రంపూర్, గౌతమ్ పూర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# ఐకాన్ క్రికెటర్ శ్రీచరణి

**- పల్లం సరోజినీ జీవన్ అభినందనలు**

**విజయవాడ, నవంబర్ 7 (ఎల్లోసింగం)**
ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాకు చెందిన మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి, ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025లో భారత జట్టుకు గర్వకరమైన విజయం సాధించారు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 14 వికెట్లు తీసి, జట్టులో దీప్తి శర్మ తర్వాత రెండవ అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్గా నిలిచారు. ఆమె ఈ ప్రదర్శనతో దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను కవ్వించారు.

ఈ ఘన విజయాన్ని బాపట్ల మహిళా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ అభినందిస్తూ, శ్రీచరణి ప్రదర్శన నిజంగా స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ రోజు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా శ్రీచరణిని వారి నివాసంలో కలిశారు మరియు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఆమెకు గ్రూప్-1 ఉద్యోగం, నగదు బహుమతి, నివాస స్థలం వంటి ప్రత్యేక బహుమతులు అందించడానికి నిర్ణయం తీసుకుంది.

పల్లం సరోజినీ జీవన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత మంత్రి లోకేష్ గార్ల క్రీడలలో మహిళలకు ఇచ్చే ప్రోత్సాహాన్ని కొనియాడారు. కడప జిల్లాకు చెందిన ఈ తెలుగమ్మాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించడం నిజంగా గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో శ్రీచరణి మరిన్ని విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



## పారాది "కాజ్ వే" మరమ్మత్తులకు

# రూ.12 లక్షలు నిధులు మంజూరు

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

ఈమధ్య కురిసిన అధిక వర్షాల వలన పారాది కాజ్ వే పూర్తిగా పాడైపోయిన కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. పోలీసు శాఖ సిబ్బంది భారీ వాహనాలను దారిమళ్లిస్తూ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న స్థానిక ఎమ్మెల్యే బేబినాయన జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, తక్షణమే మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థంచేసుకుని, సాను కూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఎస్ రాం సుందర్ రెడ్డి రూ.12 లక్షలు నిధులు మం జూరు చేసేందుకు హామీ ఇచ్చినట్లు ఎమ్మె ల్యే బేబినాయన శుక్రవారం రాత్రి తెలిపా రు.బొబ్బిలి నియోజకవర్గ ప్రజలు తరుపున జిల్లా కలెక్టర్ ఎస్ రాం సుందర్ రెడ్డి ఎమ్మెల్యే బేబినాయన ధన్యవాదాలు తెలియజేశారు.

# స్టేట్ కళా ఉస్తవ్ 2025 సత్త చాటినా గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి

### స్టేట్ లెవల్ సింగింగ్ కాంపిటీషన్‌లో రెండవ స్థానం కైవశం చేసుకున్న శ్రీ వైష్ణవి

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (ఎల్లో సింగం ప్రతినిధి) :**

స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్,రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం, సర్టిఫికెట్ అందుకున్న శ్రీ వైష్ణవి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక పాల్వంచ నవభారత్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి స్టేట్ కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది గత నెలలో కొత్తగూడెం క్లబ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం కైవశం చేసుకొని స్టేట్ కళా ఉస్తవ్ కి సెలెక్ట్ అయ్యింది నిన్న హైదరాబాద్ లో వేదికగా రాజేంద్రనగర్ లో జరిగిన కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో సేవిత శ్రీ వైష్ణవి ద్వితీయ స్థానం గెలుచుకొని అందరి ప్రశంశలు అందుకొని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్ మరియు రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం సర్టిఫికెట్ అందుకున్నరు ఇట్టి కార్యక్రమములో తల్లితండ్రులు గిన్నారపు నాగేందర్,అంబికా మాట్లాడుతూ వైష్ణవి స్టేట్ లెవల్‌లో ద్వితీయ స్థానం సంపాదించుకోవడం చాలా సంతోషంగా ఉంది మా అమ్మాయి సింగింగ్ లో మాత్రమే కాదు చదువు లో కూడా ఎప్పుడూ ఫస్ట్ ర్యాంక్ వస్తుంది రాబోవు రోజుల్లో అన్ని రంగాల్లో




అత్యుత్తమ స్థానం సంపాదించుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, నవభారత్ స్కూల్ యాజమాన్యం ప్రశంలు తెలిపి అభినందించారు వైష్ణవి ఈ ఘనత సాధించడం చాలా గర్వకారణం విద్యార్థిని విద్యార్థులకు వైష్ణవి స్ఫూర్తిగా నిలిచిందని రాబోవురోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు

# సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పాను కలిసిన. ఏఐటీయూసీ కార్మిక సంఘం

***- ఎఐటియుసి.అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్***

**భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం):**

హైదరాబాదులోని సింగరేణి భవన్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, మరియు డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు ని గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు కలిసి సింగరేణిలో నెలకొని ఉన్న పలు సమస్యల పరిష్కారం కొరకు చర్చించడం జరిగింది.అందులోభాగంగా చైర్మన్ గారిని మరియు డైరెక్టర్(పా)ను కలిసి పలు సమస్యలు తెలపడం జరిగింది సానుకూలంగా స్పందిస్తూ మెడికల్ బోర్డును ఈ నెల ఆఖరిలోపు పెట్టుటకు ఒప్పుకున్నారు, అదేవిధంగా ఇన్వాల్యుడేషన్ అయిన ఉద్యోగుల వారసులు మెడికల్ ఫిట్ అయి పోస్టింగ్ కొరకు ఎదురుచూస్తున్న 473 మంది నవ యువకులకు ఈనెల 16 తారీకున కొత్తగూడెం యందు పోస్టింగ్ ఆర్డర్స్ అందచేస్తారు. మరియు,చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశం ఈ నెల 11న జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ (జెసిసి) సమావేశం మంగళవారం(11న) రోజున జరుపుటకు అంగీకరించారు. కార్మికుల పెండింగ్ సమస్యలు స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో చర్చించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమం





సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, (ఏఐటియుసి)అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, ముస్కే సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్‌లో లంకె బిందెల ముఠా హల్చల్

- **కలకలం రే పుతున్న క్షుద్ర పూజలు**
- **ప్రజల్లో భయాందోళన!**
- **మంత్రాల పేరుతో కోట్ల రూపాయలు సంపాదన**
- **సుజాతనగర్లో ఒక వ్యక్తి ఆధ్వర్యంలో ముఠా చలనం**
- **అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై అధికారుల దృష్టి సారించాలని ప్రజల డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7 (ఎల్లో సింగం ప్రతినిధి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో క్షుద్ర పూజల ముసుగులో లంకె బిందెల ముఠా కార్యకలాపాలు విస్తరించడంతో ప్రజల్లో భయాందోళనలు పెరిగాయి. గత కొద్ది రోజులుగా ఈ ముఠా ప్రాంతంలోని పల్లెలలో తిరుగుతూ మంత్రాలు నేర్పుతామంటూ, లంకె బిందెలు చూపిస్తామంటూ ప్రజలను మభ్యపెడుతున్నట్టు సమాచారం. స్థానికంగా ఉన్న ఒక ప్రభావశాలి వ్యక్తి ఈ ముఠాకు వెనుకనుండి మద్దతు ఇస్తూ, తానే అన్నింటినీ చూసుకుంటున్నా అని గర్వంగా చెప్పుకుంటున్నాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మంత్రాల మాయలో ప్రజలను నమ్మించి, కోట్ల రూపాయలు దోచుకుంటున్న ఈ ముఠా చర్యలు ఇప్పటికే ప్రజల్లో ఆందోళన రేపుతున్నాయి. ప్రత్యేకంగా వీరికి పాడుబడ్డ గృహాలు పత్తి చేను శిధిలావస్థలో ఉన్న భవంతులులా ద్వారా కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు సమాచారం. అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ లంకె బిందెలో గుర్తు చెబుతామంటూ అర్ధరాత్రి వేళలో ఆర్తనాదాలు చేస్తూ గ్రామాల చుట్టూ తిరుగుతూ నిర్మానుషమైన ప్రాంతాలను ఎంచుకొని వారు చేసిన క్షుద్ర పూజలు తవ్వకాలను జరిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నది



వాటిని చూసినా ప్రజలు స్థానికులు ఇవేమీ వింత పనులు అంటూ భయభ్రాంతులకు గురవుతున్న రు.స్థానికులు, అధికారుల తక్షణ జోక్యాన్ని కోరుతున్నారు.సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఈ క్షుద్ర పూజా చర్యలపై పోలీసులు, రెవెన్యూ మరియు ఇంటెలిజెన్స్ విభాగాలు దృష్టి సారించాలి అని గ్రామపెద్దలుఅభిప్రాయపడ్డారు.ప్రజలఅభిప్రాయం ప్రకారంఇలాంటి క్షుద్ర మంత్రాలకు మోసపోకూడదు. అధికార యంత్రాంగం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి" అని గళమెత్తుతున్నారు. సమాజంలో మూఢనమ్మకాల పేరుతో నడిచే క్షుద్ర పూజలు, మాయమంత్రాల నాటకాలప్రజలను మభ్యపెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. సుజాతనగర్లో జరుగుతున్న ఈ ఘటనపై ప్రభుత్వం, పోలీసులు తక్షణచర్యలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. లేనియెడల ప్రజలలో మూఢనమ్మకాలను ఇమిడింప చేసి రాబోవు రోజుల్లో మనుషలను బలిచ్చే సంస్కృతిని వాళ్ళు నేర్పుతారని ఆ ప్రదేశాన్ని చూసిన ప్రజలు వారి అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు.

## విజయవాడ సెంట్రల్‌లో నూతన టీడీపీ కార్యాలయం ప్రారంభం



**విజయవాడ, నవంబర్ 7(ఎల్లో సింగం):**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని 63వ డివిజన్, రాజీవ్ నగర్‌లో శుక్రవారం కొత్త తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఉత్సాహభరితంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు, అలాగే బొండా. రవితేజ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజల ఉత్సాహభరిత సందడి కొత్త కార్యాలయాన్ని మరింత ప్రత్యేకతతో గుర్తుచేసింది. ఈ కార్యాలయం స్థానిక ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి, పార్టీ కార్యకలాపాలను సమీకరించడానికి ఒక కేంద్రంగా మారనుంది. సంక్షేపంగా, విజయవాడ సెంట్రల్‌లో కొత్త టీడీపీ కార్యాలయ ప్రారంభం ప్రాంతీయ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని సృష్టించింది.

ఈ కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు, బిల్డింగ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల. రఘు, డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, డివిజన్ కార్పొరేటర్లు తిరుపతమ్మ, నవనీతం సాంబశివరావు, ఘంటా. కృష్ణ మోహన్, గొట్టుముక్కల. వేంకీ, లబ్బా. దుర్గా, పైడి. శ్రీను మరియు పార్టీ కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

**చంద్రగిరి నియోజకవర్గ సీనియర్ జనసేన అధ్యక్షులు**

## తపసి మురళి రెడ్డి అడ్వాన్స్ పుట్టిన జన్మదిన శుభాకాంక్షలు




**చంద్రగిరి, నవంబర్, 7(ఏల్లో సింగం)**

చంద్రగిరి నియోజవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి మరియు మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు తరపున అడ్వాన్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ కార్యకర్తలకు ధైర్యంగా నిలుస్తూ తనకంటూ ఓ గుర్తింపు సాధించిన నాయకుడు తపసి మురళి రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ జనసేన అధ్యక్షులు తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు ప్రెస్ క్లబ్ తరపున జన్మదిన శుభాకాంక్షలు



## నాయనూరులో ఉచిత దంత వైద్య శిబిరం

కుప్పం, నవంబర్ 7(ఏల్లో సింగం)



కుప్పం మండలం నాయనూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కే సి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వైద్యులు విద్యార్థులకు పంటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రోజుకు రెండు సార్లు పళ్ళు తోమడం, తీపి పదార్థాలను అధికంగా తీసుకోవడం నివారించడం, సరైన పద్ధతిలో బ్రష్ చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పళ్ళు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక రకాల దంత సమస్యలు, నోటి దుర్వాసన వంటి సమస్యలను నివారించవచ్చని వైద్యులు చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పేస్ట్, బ్రష్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మంజునాథ్ ఆధ్వర్యంలో డాక్టర్ భవ్యతో పాటు ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని అభినందనలు తెలిపారు.

## సీతంపేట ఐటిడిఏ గ్రీవెన్స్‌కి 6 వినతులు



సీతంపేట నవంబర్ 7(ఎల్లో సింగం)

స్థానిక ఐటిడిఎలోనిర్వహించిన పిజిఆర్ఎస్‌కి ఆరు వినతలువచ్చాయి. పిఒ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ నిర్వహించారు. పెద్దపొల్లంకి వలసలోనేయధావిధిగా అంగన్వాడీ కేంద్రం కొనసాగించాలనిసుమలత విన్నవించారు. పులిపుట్టి చెందిన జిసుజాత తనకు వింతంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు. సిరికొండ, ఒబ్బంగికి ఆశా వర్కర్ పోస్టుమంజూరు చేయాలని ప్రతిభ కోరారు.కె.వీరగొట్టంకు చెందిన రామారావు ఏదైనా ఉపాధికల్పించాలని కోరారు. ఈగ్రీవెన్స్ లో డిడి అన్నదొర,డిప్యూటీ డిఇఒ రామ్మోహన్ రావు, ఇఇ రమాదేవితదితరులు పాల్గొన్నారు.

## 270 మందికి దుప్పట్లు పంపిణీ

సీతంపేట నవంబర్ 7(ఎల్లో సింగం)

మాస్టర్ కె. పార్వతీకుమార్ 81వ జయంతి సందర్భంగా రామగిరిక్షేత్రంలో వాల్మీకి వనవాసి శ్రేయో సంస్థఅధ్యక్షులు, సామాజిక కార్యకర్త ఎస్పీపెంటయ్య మాస్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం 270 మంది వృద్ధులకు,వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రతిఏటా నిర్వహిస్తామన్నారు. చుట్టుపక్క గ్రామాల నుంచి ప్రజలు వచ్చారనితెలిపారు. ఇలాంటి సామాజిక సేవతో ముందుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలోసంస్థ కార్యదర్శి రామారావుస్వామి, నవీన్, భాస్కరరావు, వెంకటేష్ పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కుప్పం బాలిక తేజశ్రీ

కుప్పం, నవంబర్ 7(ఏల్లో సింగం)





కుప్పం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు 8 వ తరగతి చదువుతున్న తేజశ్రీ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడంపై పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వం తరపున క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో తమ కుమార్తె పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీలు అండర్ 14, అండర్ 17, అండర్ 19 అను 3 విభాగాలుగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో అండర్ 14 విభాగంలోని యోగ పోటీలలో తమ కుమార్తె వరుసగా మూడుసార్లు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కాగా ఈ సంవత్సరం క్రీడా పోటీలలో భాగంగా నవంబర్ 5వ తేదీన చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం గ్రామంలో జిల్లాస్థాయి యోగా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన తమ కుమార్తె తేజశ్రీని మొదటి స్థానంలో ఎంపిక చేసి, రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్టు కార్యక్రమ నిర్వాహకులు బాబు, శారదలు ప్రకటించినట్టు వారు తెలిపారు. వారి ప్రకటన మేరకు జిల్లాస్థాయి యోగ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తమ కుమార్తె వరుసగా మూడవసారి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో మూడవసారి పాల్గొంటున్న తేజశ్రీ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు.

## అభివృద్ధి,సంక్షేమం అందించే చేతి గుర్తుపై

# మీ విలువైన ఓటు వేసి గెలిపించండి

*- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్*

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (ఎల్లో సింగం ప్రతినిధి :



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి యూసుఫ్ గూడా డివిజన్ లో అజ్మీర సురేష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు..ఈ సందర్భంగా వారు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు..ఉప ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపించాలని,నవీన్ యాదవ్ కు ఒక అవకాశం ఇచ్చి,మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఓటర్లను కోరారు..

# వృద్ధులు.. వికలాంగులకు దుప్పట్లు

పంపిణీ కుప్పం నవంబర్ 7(ఏల్లో సింగం)



కుప్పం పట్టణంలో ప్రస్తుతం చలి అధికంగా ఉండటం వల్ల ఎంతోమంది నిరాశ్రయులు చలికి తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతూ, దాతల కోసం ఎదురుచూస్తున్నరు. అటువంటి తరుణంలో ఈ విషయాన్ని గమనించిన కుప్పం సమాచారం సొసైటీ సభ్యులు శుక్రవారం దాదాపు 55 మంది నిరాశ్రయులకు దుప్పట్లను పంపిణీ చేశారు. రైల్వే స్టేషన్ దగ్గర, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, పలు ప్రాంతాలలో ఉన్న నిరుపేదలు, యాచకులకు దగ్గరుండి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. కుప్పంలో చలి తీవ్రత ఎక్కువగా ఉందని చాలా నిరుపేదలు, యాచకులు దప్పట్లు లేక రోడ్డు పక్కన చలిలోనే నిద్రిస్తున్నారని వారికి సొసైటీ తరపున ఈ కార్యక్రమం ద్వారా దుప్పట్లు అందించామని చెప్పారు. గతనెల చలికోట్లు పంపిణీ చేశామన్నారు. ఈ వారం దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో మరి కొంతమందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా శీతాకాలంలో వృద్ధులకు దుప్పట్లు, చలి దుస్తులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. పేదలకు సేవ చేయడమే ధ్యేయంగా తమ సొసైటీ పనిచేస్తుందన్నారు. ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడ్తామని తెలిపారు. సమాజ సేవలో ప్రధానమైనది మానవ సేవని తోటి మనిషికి సేవ చేయడంలో ఆనందం ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, మతీన్, గని, ఫైరోజ్, సురేష్, కృష్ణ, సోము, ఖలీమ్, చంద్ర, రాజువేల్, గురు స్వామి, ఇస్మాయిల్, పటేల్ బాబు, సంతోష్, నూరు, కృష్ణ చారి, అల్తాఫ్, మిస్టర్ ఆర్కె మొబైల్ రఫీక్, వినోద్, లాలు, అజీమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం స్ఫూర్తిని నిలబెట్టాలి

**జిల్లా వ్యాప్తంగా గీతాలాపన : జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి**



విజయనగరం, నవంబరు 7(ఎల్లో సింగం):

వందేమాతరం గీతానికి స్ఫూర్తిని నిలబెట్టే ప్రయత్నంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఎస్. శ్రీనివాసమూర్తి పౌరులను, విద్యార్థులను కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ గీతానికి 2025 నవంబర్ 7న సరిగ్గా 150 సంవత్సరాలు పూర్తవడంతో, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా “వందేమాతరం 150” ఉత్సవాలను ప్రారంభించింది. అన్ని పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఉదయం 10 గంటలకు సామూహికంగా వందేమాతరం ఆలపించబడింది. బాబామెట్ట పిఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో జరిగిన కార్యక్రమానికి డిఆర్ఓ శ్రీనివాసమూర్తి ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వారు తిలకించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో ఉద్యమ గీతంగా, దేశ ప్రజలను ఐక్యంగా నిలిపిందని, అందరి కృషితో దేశాభిమానం మరింత బలపడాలని అన్నారు. విజయనగరం కోటలోని అన్ని విద్యాసంస్థల్లో సామూహిక గీతాలాపన ఘనంగా జరిగింది. జిల్లా సర్వజన ఆసుపత్రిలో కూడా వైద్యులు, సిబ్బంది వందేమాతర గీతాన్ని ఆలపించి, అనంతరం కేన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో డాక్టర్ కెవిఎల్ఎన్ రాజు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంబశివరావు, సెట్విజ్ సీఈఓ వి. విశ్వేశ్వరరావు, మేనేజర్ కెవి రమణ తదితరులు పాల్గొన్నారు.